Biblical Foundations For Freedom
Releasing God's Life-changing Truth To A New Generation

ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయ


# "ఆందోళనలను" అధిగమించుట

## సమాధానము వెదుకుట = దేవుణ్ణి కనుగొనుట




Rev. Paul Bucknell U.S.A.

# విశ్వాసం మరియు విశ్వాస్యత



# THE GODLY MAN

When God touches a man's life

## దేవుడు

ఒక వ్యక్తిని తాకినప్పుడు అతడు

# దైవ జనుడు

**విశ్వాసం లేకుండా దేవునికి ఇష్టుడై ఉండుట అసాధ్యము: దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు, తన్ను వెదుకు వారికి ఫలము దయచేయు వాడని నమ్మవలెను. (హెబ్రీ 11 : 6)**

### 'విశ్వాసం' అను అంశం చదువుటలో ఉద్యేశ్యం :

మనము దేవునిలో ఇంకా అత్యధిక విశ్వాసము కలిగి ఉండాలని.
మనము మన విశ్వాసములో క్రమముగా దేవునిలో ఎదగాలని.
మనము విశ్వాసము యొక్క ఆత్మీయ శక్తి , అది పని చేయవిధానం గురించి బాగుగ అర్దం చేసు కొనుటకు
మనము విశ్వాసంలో ఎదుగుచు, మన చుట్టూ ఉన్న వారిపై విశ్వాస్యత కనబరచులాగున.

## విషయ సూచిక


| | |
|---|---|
| విశ్వాసం మరియు విశ్వాస్యత | విశ్వాసం మరియు విశ్వాస్యత అంతటి గురించి |
| పరలోకం మరియు భూమి మధ్య సమానత్వం | క్లుప్తముగా విశ్వాసపరుల గురించి చూచుట - హెబ్రీ 11 |
| బైబిల్ విశ్వాసం vs. లోక విశ్వాసం | కృత్రిమమైన విశ్వాసం ఎలా ఉంటుంది ? |
| నీతిమంతులు విశ్వాసం ద్వారా బ్రతుకును | ఏ విధంగా ప్రవర్తన బాగుపడుట ప్రారంభమవుతుంది ? |
| దేవుని యొక్క మహా విశ్వాస్యత | దేవుడు ఏ విధంగా తన విశ్వాస్యతను కనబర్చును ? -- 2 కొరింధి 6 |
| విశ్వాసానికి సంబంధించిన పదాలను చదువుట | ఈ విశ్వాసం అనే అంశం, గ్రీకు పదం నుండి వచ్చిన విధం కనుగొనుట. |
| విశ్వాసమును, విశ్వాస్యతకు అభివృద్ధి పర్చుట | విశ్వాసం ఏ విధంగా, ఆచరణ బద్ధముగా విశ్వాస్యత లోకి నడిపించును ? -- పిలిప్పీ 2 : 3 ధ్యానించుట. |
| మనలో దేవుని విశ్వాస్యత | అవిశ్వాస్యత ఉండడానికి ఏ పొరపాట్లు ఉన్నాయి. ఎందుకు ? తిరిగి ఆయన విశ్వాస్యతను ఎలా పొందు కోవాలి ? |
| దేవుని విశ్వాస్యత మరియు సాతాను ప్రణాళిక | దేవుని యందు విశ్వాస్యత కలిగి యున్న ప్రజలను సాతాను ఎట్లు శోధించును ? |



గ్రంథకర్త :

**రెవ. పాల్ బక్‌నెల్, అమెరికా.**

అనువాదకులు :

**పాస్టర్ పండు. యబ్బోజు చౌదరి**

**విజయనగరం.**

# “విశ్వాసము : పరలోకం మరియు భూముల సంబంధం”

## హెబ్రీ - 11వ అధ్యాయం.

విశ్వాసవీరులుగా లేకుండా, దైవిక వ్యక్తులుగా ఉండలేము. బైబిల్ గ్రంధమంతా కూడా విశ్వాసపరులుగా చేయుటకై కంకణం కట్టింది, వారు నమ్మిన దేవుని వలన రూపుదిద్దబడి, ఆ దేవుని గుణాలు కలిగి వుండు ప్రజలవలె చేయుటకు కూడా ఉద్దేశించబడినది. దీనిని స్పష్టంగా మనముందు హెబ్రీ 11 అధ్యాయంలో ఉంచుట చూస్తున్నాం, “విశ్వాస జాబితా” నిజానికి 'విశ్వాస పరుల జాబితా' చాలా గొప్పది ఎందుకనగా ఇందులో ఉన్న స్త్రీ పురుషులు, విశ్వాసంలో లోతుగా జీవించినవారు. వారు విశ్వాస పరులు, కాని సామన్యంగా విశ్వాసాన్ని కనపర్చిన వారు మాత్రమే కాదు, గానీ దేవుడు నిజంగా వారితో సహవాసం చేయుటకు సంతోషించినాడు. వారి యెడల దేవుడు ఆనందించినాడు.

దానియేలు (12:1), యేసు మత్తయి 24:21 లో మరియు పౌలు 2 తిమోతి 3 లో చివరి ఘడియలలో మంచి చెడుల వైపరీత్యాల గురించి వర్ణించ బడ్డాయి. మనం అనుకోవచ్చు ఈ శ్రమలు, శోధనలు ఏవో క్రొత్తవని. కానేకాదు. మన కష్టాలు చాలా మట్టుకు మనయొక్క పరిస్థితుల ప్రభావాల మీద కూడా ఆధారపడి ఉంటాయి. హెబ్రీ 11వ ఆధ్యాయంలో ఉన్న వ్యక్తులు స్పష్టంగా వారియొక్క వ్యామోహాల లో అవినీతిలో, శోదింపబడుటలో, శ్రమలలో, నిగ్రహం కనబర్చి, వాటికంటే గొప్పదైన, చిరకాలం నిలిచేది పొందుకున్నారు. వారికున్న బలమైన విశ్వాసమే వారిని విశ్వాస వీరులుగా తయారు చేసింది. కాబట్టి ఈ రకమైన విశ్వాసాన్ని మనము అనుసరించుదాం. ప్రభావాలు మన జీవితంపై ఎలా ఉన్నప్పటికి ఇదే విశ్వాసాన్ని అనుసరిద్దాం. దేవుని ఎరిగినవారికి ఒకటే ధ్యేయం - ఆయనకు విధేయత చూపించి ఆయనయందు ఆనందించుటే లక్ష్యం.

క్రింద, హెబ్రీ 11 వ అధ్యాయం పై ప్రత్యేక స్టడీలో ప్రతి ఒక్కొక్క వ్యక్తి యొక్క పరీక్ష (శోధన), వారి విశ్వాసం గురించి పరిశీలిద్దాం హెబ్రీ పత్రిక రచయిత వలె చివరిలో కొన్ని గడులను ఖాళీ చాలక వదిలేస్తున్నాం. కాని ప్రతి వ్యక్తిదీ చాలా గొప్ప స్టడీ. ఏ అనుమానం లేకుండా త్వరితంగా ఈ వ్యక్తుల జీవితాలు గుండా వెళ్ళి, వీరిని మాదిరిగా మనముందు పెట్టుకొని మనం కూడా బలంగా ఉండుదము.

| | | | |
|---|---|---|---|
| **విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి ఉన్న వనుటకు రుజువునై యున్నది. దీనిని బట్టి మన పెద్దలు సాక్ష్యము పొందిరి. (హెబ్రీ 11 : 12)** | | | |
| **సామాన్య ప్రజలు** | సృష్టి | **లౌకిక పరీక్ష** ఒకవేళ నేను ఒక సృష్టి కర్తను గుర్తించితే, నేను అతడికి విధేయుడనవ్వాలి | ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవనియు, అందును బట్టి దృశ్యమైనది కనబడెడు పదార్ధములచే నిర్మింపబడలేదనియు విశ్వాసము చేత గ్రహించుకొనుచున్నాము. (హెబ్రీ 11:3) |
| **హేబెలు** | బలి | **బహుమానంలో పరీక్ష** కొద్దిగా చెల్లించి నేను పొందుకుంటాను | విశ్వాసమును బట్టి హేబెలు కయీను కంటె శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను. దేవుడతని అర్పణలను గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు అతడు ఆ విశ్వాసమును బట్టి నీతి మంతుడని సాక్ష్యము పొందెను. అతడు మృతి నొందియు ఆ విశ్వాసము ద్వారా మాట్లాడుచున్నాడు. (హెబ్రీ 11:4) |
| **హనోకు** | కొనిపోబడెను | **అన్యోన్యత పరీక్ష** జీవితం కంటే దేవున్ని ఎక్కువ ప్రేమిస్తాను | విశ్వాసమును బట్టి హనోకు మరణము చూడకుండునట్లు కొనిపోబడెను. అతడు కొనిపోబడక మునుపు దేవునికి ఇష్టుడై యుండెనని సాక్ష్యము పొందెను, కాగా దేవుడతని కొనిపోయెను గనుక అతడు కనబడలేదు (హెబ్రీ 11:5) |
| **“విశ్వాసం లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యం: దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయచేయువాడని నమ్మవలెను గదా (హెబ్రీ 11:6)** | | | |
| **నోవాహు** | ఓడ | **విధేయత పరీక్ష** | విశ్వాసమును బట్టి నోవాహు అది వరకు చూడని సంగతులను గూర్చి దేవుని చేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై తన యింటి వారి రక్షణ కొరకు ఒక ఓడను సిద్ధము చేసెను. అందువలన అతడు లోకము మీద నేర స్థాపన చేసి విశ్వాసమును బట్టి కలుగు నీతికి వారసుడాయెను (హెబ్రీ 11:7) |
| **అబ్రహాము** | ప్రదేశం (భూమి) | **అసౌకర్యాల పరీక్ష** ఎలాంటివి ఎదుర్కోవలసి వస్తుందో తెలియదు | అబ్రహాము పిలువబడి నప్పుడు విశ్వాసమును బట్టి ఆ పిలుపునకు లోబడి, తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలు వెళ్లెను. మరియు ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగక బయలువెళ్లెను. (హెబ్రీ 11:8) |
| **శారా** | గర్భం | **అద్భుతం గురించి పరీక్ష** గర్భం ధరించవలసిన వయస్సు కాకపోయినా | విశ్వాసమును బట్టి శారాయి వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడని యెంచుకొనెను. గనుక తాను వయస్సు గతించిన దైనను గర్భము ధరించుటకు శక్తి పొందెను. |

వీరందరు ఆ వాగ్దానముల ఫలము అనుభవింపక పోయినను, దూరము నుండి చూచి వందనము చేసి, తాము భూమి మీద పరదేశులమును యాత్రికులమునై యున్నామని ఒప్పుకొని, విశ్వాసము గలవారై మృతి నొందిరి. ఈలాగు చెప్పువారు తమ స్వదేశమును వెదకుచున్నామని విశద పరచుచున్నారు కారా ? వారు ఏ దేశము నుండి వచ్చిరో ఆ దేశమును జ్ఞాపకమందుంచుకొన్న యెడల మరల వెళ్ళుటకు వారికి వీలు కలిగియుండును. అయితే వారు మరి శ్రేష్ఠమైన దేశమును, అనగా పరలోక సంబంధమైన దేశమును కోరుచున్నారు. అందుచేత తాను వారి దేవుడునని అనిపించుకొనుటకు దేవుడు వారిని గూర్చి సిగ్గుపడడు, ఏలయనగా ఆయన వారి కొరకు ఒక పట్టణము సిద్ధపరచి యున్నాడు. (హెబ్రీ 11:13-16).

| | | | |
|---|---|---|---|
| **అబ్రహాము** | కుమారుణ్ణి బలి ఇచ్చాడు | **అసాధ్యమైన** దాని విషయంలలో పరీక్ష తిరిగి జీవమిచ్చువాడు దేవుడే అని నమ్మాడు | అబ్రహాము శోధింపబడి విశ్వాసమును బట్టి ఇస్సాకును బలిగా అర్పించెను. ఎవడు ఆ వాగ్దానములు సంతోషముతో అంగీకరించెనో అందుకు ఏకైక కుమారుణ్ణి అర్పించెను. (హెబ్రీ 11:17) |
| **ఇస్సాకు** | దీవెన | **భవిష్యత్తు గురించి** పరీక్ష దేవుని ఆశీర్వాదం వస్తుందని దృఢనమ్మిక ఉంచాడు | విశ్వాసమును బట్టి ఇస్సాకు జరుగబోవు సంగతుల విషయమై యాకోబును ఏశావును ఆశీర్వదించెను. (హెబ్రీ 11:20) |
| **యాకోబు** | దీవించబడి ఆరాధించెను | **రాజభక్తి విషయంలో** యేసేపు కోపం పోవు లాగున దేవుని యందు నమ్మిక ఉంచడం | విశ్వాసమును బట్టి యాకోబు అవసాన కాల మందు యేసేపు కుమారులలో ఒక్కొక్కరిని ఆశీర్వదించి తన చేతి కఱ్ఱ మొదలుమీద ఆనుకొని దేవునికి నమస్కారము చేసెను. (హెబ్రీ 11:21) |
| **యేసేపు** | అతని ఎముకలు | **దేవుని వాగ్దానాల విషయంలో పరీక్ష** ఎలాగైనా దేవుడు తన ప్రజలను తిరిగి తీసుకొని వెళతాడు | యేసేపు తనకు అవసాన కాలము సమీపించినప్పుడు విశ్వాసమును బట్టి ఇశ్రాయేలు కుమారుల నిర్గమనమును గూర్చి ప్రశంసించి తన శల్యములను గూర్చి వారికి ఆజ్ఞాపించెను. (హెబ్రీ 11:22) |
| **మోషే తల్లి దండ్రులు** | తమ కుమారున్ని దాచి యుంచారు | **భయంలో పరీక్ష** మనుష్యలకు భయపడుట కంటే దేవునికే భయ పడుట | మోషే పుట్టినప్పుడు అతని తల్లిదండ్రులు శిశువు సుందరుడై యుండుట చూచి, విశ్వాసమును బట్టి రాజాజ్ఞకు భయపడక మూడు మాసములు అతని దాచి పెట్టిరి. (హెబ్రీ 11:23) |
| **మోషే** | ఐగుప్తు ఐశ్వర్యము | **సమృద్ధి - గురించి** పరీక్ష సకల ఐశ్వర్యము కంటే దేవుని వాగ్దానాలను వెదుకుట | అల్ప కాలము పాప భోగము అనుభవించుటకంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించెను. (హెబ్రీ 11:25) |
| **మోషే** | ఐగుప్తును విడిచెను | **ఎదుర్కొనుటలో** పరీక్ష ఫరోసైన్యం విషయంలో దేవునిపై నమ్మిక ఉంచుట | విశ్వాసమును బట్టి అతడు అదృశ్యుడైన వానిని చూచుచున్నట్టు స్థిరబుద్ధి గలవాడై, రాజాగ్రహమునకు భయపడక ఐగుప్తును విడిచి పోయెను. (హెబ్రీ 11:27) |
| **మోషే** | పస్కాను ఆచరించెను | **అసామాన్యమైన దానిలో పరీక్ష** వింతగు ఈ క్రొత్త సాంప్రదాయాలలో కూడా దేవునిపై నమ్మిక అవసరం | తొలి చూలు పిల్లలను నాశనము చేయువాడు ఇశ్రాయేలీయులను ముట్టకుండు నిమిత్తము అతడు విశ్వాసమును బట్టి పస్కాను, రక్త ప్రోక్షణ ఆచారమును ఆచరించెను. (హెబ్రీ 11:28) |
| **మోషే** | ఎర్ర సముద్రమును దాటెను | **సమర్పించు కొనుటలో పరీక్ష** ప్రాణములతో దేవుని యందు నమ్మికయుంచుట | విశ్వాసమును బట్టి వారు పొడి నేల మీద నడచినట్లు ఎఱ్ఱసముద్రములో బడి నడిచి పోయిరి. ఐగుప్తీయులు అలాగు చేయజూచి మునిగిపోయిరి. (హెబ్రీ 11:29) |
| **ఇశ్రాయేలు** | ఎరికో చుట్టూ తిరిగెను | **వ్యూహాల యందు** పరీక్ష గోడలు కూలుట గూర్చి ఎన్నడూ వినలేదు | విశ్వాసమును బట్టి యేడు దినముల వరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత యెరికోగోడలు కూలెను. (హెబ్రీ 11:30) |

| | | | |
|---|---|---|---|
| **రాహాబు** | వేగువారిని ఆహ్వానించింది | **సాహసం గూర్చి పరీక్ష** దేనినీ లెక్కచేయలేదు చేసిందా ? | విశ్వాసమును బట్టి రాహాబనువేశ్య వేగుల వారిని సమాధానముగా చేర్చు కొనినందున అవిధేయులతో పాటు నశింపక పోయెను. (హెబ్రీ 11:31) |
| గిద్యోను | | | వారు విశ్వాసము ద్వారా రాజ్యములను జయించిరి, నీతి కార్యములను జరిగించిరి. వాగ్దానములను పొందిరి, సింహముల నోళ్లను మూసిరి. అగ్ని బలమును చల్లార్చిరి. ఖడ్గధారను తప్పించుకొనిరి; బలహీనులుగా ఉండి బలపరచబడిరి, యుద్ధములో పరాక్రమశాలులైరి, అన్యుల సేనలను పారద్రోలిరి. (హెబ్రీ 11:33,34) |
| బారాకు | | | |
| సంసోను | | | |
| యెఫ్తా | | | |
| దావీదు | | | |
| సమూయేలు | | | |
| **ప్రవక్తలు** | | | స్త్రీలు మృతులైన తమ వారిని పునరుత్థానము వలన తిరిగి పొందిరి. మరి కొందరైతే మరి శ్రేష్ఠమైన పునరుత్థానం పొందగోరి విడుదల పొందనొల్లక యాతన పెట్టబడిరి. మరి కొందరు తిరస్కారములను కొరడా దెబ్బలను, మరి బంధకములను ఖైదును అనుభవించిరి. రాళ్లతో కొట్టబడిరి, రంపములతో కోయబడిరి, శోధింపబడిరి, ఖడ్గముతో చంపబడిరి, గొర్రె చర్మములను, మేక చర్మములను వేసుకుని, దరిద్రులై యుండి శ్రమ పడి హింస పొందుతూ అడవులలోను కొండమీదను, గుహలలోను, సొరంగములలోను, తిరుగులాడుచూ సంచరించిరి. లట్టివారికి ఈ లోకము యోగ్యమైనది కాదు. (హెబ్రీ 11:35-38) |
| **వీరందరు తమ విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందిన వారైనను, మనం లేకుండా సంపూర్ణులు కాకుండు నిమిత్తము దేవుడు మన కొరకు మరి శ్రేష్ఠమైన దానిని ముందుగా సిద్ధపరిచెను గనుక వీరు వాగ్దాన ఫలము అనుభవింపలేదు. (హెబ్రీ 11:39,40)** | | | |

విశ్వాసమనునది దేవుని బహుమానమని మనకు ఖచ్చితంగా తెలుస్తున్నది (ఎఫెసీ 2:8) మన యొక్క విశ్వాసమును ఆయా పరిస్థితులలో, దానికనుగుణంగా ఉపయోగిస్తుంటాము. యదార్థమైన విశ్వాసము నిజమైన విశ్వాస్యతను ఇస్తుంది. విశ్వాస్యత అనునది, ఆయా పరిస్థితులలో దేవుడు ఆశించే దానికి తగిన జవాబు. నీ జీవితంలో ఏఏ విషయాల్లో నీవు పరీక్షించబడ్డావు ? **ప్రతి పరీక్ష, ఒక విశ్వాసపు పరీక్షే**, ఒకవేళ మనం పడిపోతే, ముందుకి వెళ్లలేము. "విశ్వాసం లేకుండా, దేవున్ని సంతోషపరచలేము". యేసు మాత్రం సంపూర్ణ విశ్వాసం గలవాడు. ఆయన యొక్క బాప్తీస్మ సమయంలో, తండ్రి - "నీవు నా ప్రియ కుమారుడవు, నీయందు నేనానందించుచున్నాను". అని పలికాడు (మార్కు - 1:11), ఆయన యొక్క విశ్వాసాన్ని బట్టి ఆత్మ సంపూర్ణంగా ఆయనపై ఉన్నది. మనము ఆ విధమైన ఆయనయొక్క అధిక ఆత్మను పొందాలంటే, ఆయన మనకిచ్చిన వాటిలో విశ్వాసమును కనపర్చాలి. దేవుడు ఏమి ఆశిస్తాడో దాని ప్రకారం చేస్తే మనం ఎల్లప్పుడూ విజయం సాధిస్తాం.

కొన్నిసార్లు మనం శారీరక సమృద్ధిపై నిమగ్నమైనప్పుడు, దేవుడు అప్పుడప్పుడూ మనయొక్క సమృద్ధిని, సుఖాలను తీసివేయవలసి వస్తుంది. ఎలాగనగా మనయొక్క పనిని తీసివేయడం, మార్పులు చేయడం, మరణం రావడం, రోగం రావడం, సమస్యలు రావడం వంటివి కలిగిస్తాడు. ఈ పరిస్థితులు వచ్చినప్పుడు ఆయన యందు ఎక్కువగా నమ్మికముంచే అవకాశాలుగా తీసుకోవాలి. **ఒకవేళ ఆ సమస్య మన పొరపాటు వల్లనైనదైతే**, హృదయంలో మార్పు తెచ్చుకొనినట్లైతే, అది విశ్వాసంలో ఎదుగుటకు మార్గమవుతుంది.

"నీ సంతానము ఈలాగు ఉండునని చెప్పినదానిని బట్టి ....... .... రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలము పొందెను" రోమా 4:18-21.

అబ్రహాము యొక్క బలహీనత కూడా, దేవునియందు నమ్మిక ఉంచుటకు అవకాశం కల్పించింది.

**ఒక చిన్న ప్రార్థన :**

ప్రియ ప్రభువా, మా ప్రస్తుత పరిస్థితులు ఏలాగున్నను, అలాంటి సమయాలలో నీ యందు నమ్మిక ఉంచే విశ్వాసమును దయచేయుము. మా అంతట మేము అధిగమించలేము. మా యొక్క క్లిష్ట పరిస్థితులలో మేము నిన్ను వెదకి, నీ అసాధ్యమైన గొప్ప మార్గాల గుండా నడవాలని ఆశయై ఉన్నది. నీవు మాత్రమే మాకు సహాయము చేయగలవాడవు.


# "బైబిల్ విశ్వాసము మరియు లోక విశ్వాసము"

ఒక క్రైస్తవుడిని విశ్వాసమనునదే శక్తితో నింపునది మరియు నడుపునదైతే, మనమింకా ఆ విశ్వాసము యొక్క కృత్రిమత్వమును గురించి తెలుసుకోవాలి. లోకంలో కనబడే విశ్వాసమైతే అనేక రకాల ముసుగులు వేసుకొని, వాటితో గుర్తించబడతాది. ఏది ఏమైనా దీని మోసపూరితమైన హృదయం మాత్రం మానవజాతిలో తరతరాలు నుండి కూడా ఒకే విధంగా ఉంది. అయితే మనం రెండు ప్రశ్నలు అడగాలి.

1. ప్రస్తుత కృత్రిమ విశ్వాసపు వివరణ ఎలా కనబడుతుంది ?
2. ప్రపంచ విశ్వాసము హృదయ పరిమాణాలలో ఎలా ఉంది ?

**1. ప్రస్తుత కృత్రిమ విశ్వాసపు వివరణ ఎలా కనబడుతుంది ?**

బైబిల్ అనుసారిత విశ్వాసం దేవుని ప్రజలను రూపుదిద్దుతుంది. విశ్వాసమంటే, అది ముగింపు కాదు గాని, సాధనం. దేవుడు మాత్రమే ముగింపు. విశ్వాసము మానవుని యొక్క ప్రాణము యేసుక్రీస్తు ద్వారా దేవునితో సంధానమగునట్లు సహాయపడుతుంది. ఈ విధమగు పరలోక సంబంధమగు విశ్వాసం ద్వారా, వారి భూలోక సంబంధమైన జీవితం మార్పు చెందుతుంది.




విశ్వాసము వారి యొక్క జీవితాలను సరిదిద్దుతుందని లోకము నమ్ముతుంది. అయితే వారు వేరే ఉద్ధేశ్యం కలిగిఉంటారు. మానవత్వంలో పాతుకు పోయిన విషయమేమంటే వారి యొక్క విశ్వాసము వారి కలలకు, వారు ఆశించిన దానిని బట్టి ఆధారపడి ఉంటుందని. **వారి విశ్వాసము - మానవులకు మాత్రమే పరిమితం**. ఈ విశ్వాసం అతని నుండి బయటకు వెళ్లదు. అంతే కాకుండా వారు ఆరాధించే మతము, వేదాంతాలు కూడా వారి హృదయంలో నుండి బయటకు వచ్చినవే. ఈ కారణాల బట్టి అతడి ప్రకటించుకొనే జీవిత గురిలన్నీ తన కొరకు సాధించుకొనుటే. వారు ఎక్కువగా కష్టపడడం, తన కలలు నిజం చేసుకోవడానికి ఇంకా ఎక్కువ ప్రేరేపితుడవడం మొదలగునవి చేస్తారు. కాబట్టి వారి విశ్వాసము పూర్తిగా అభివృద్ధి చెంది సంపూర్ణ శక్తి ధరించుకొనును.

ఈ దినం మానవునిలో ఉన్న ధైర్యం నమ్మకం అను వాటి యొక్క తర్ఫీదు ఇంతకు ముందెన్నడూ లేని విధంగా ఉంది. దాని అర్థమేమనగా ముందు ముందు ప్రపంచ దుస్థితిని ఇంకా చూడాల్సి ఉంది. ఉదాహరణకు అల్-ఖైదా పాఠశాలల్లో వేలకొలది వ్యక్తులను వారికి వారే చంపుకోవడానికి సిద్ధపడునట్లు తయారు చేస్తుంది. కనుక వారు ఇతరులను కూడా చంపగలరు. అంటే మన విద్యారంగం ఈ విధమైన మానవతా వాదులకు ఊపిరి పోస్తున్నది. వీరు ఇదంతా ఎలా చేస్తున్నారంటే ఒక ప్రక్క తల్లి దండ్రుల బాధ్యతలు విడిచి, ఆత్మ విశ్వాసము, ఆత్మ స్థైర్యములను విడిచి పెట్టుట ద్వారా చేస్తున్నారు. వైద్య, విజ్ఞాన శాస్త్ర రంగాలలో ముందున్నమన్న ఆలోచనచే క్రమేపీ మానవుడు మోసగించబడి, నెమ్మదిగా ఇప్పుడు గర్వము అనే బుడగగా ఉబ్బిపోతున్నాడు. ఇంతకు ముందెన్నడూ లేని రీతిగా మానవుడు ఇప్పుడు తనకు తానే ఏ సమస్యనైనా పరిష్కరించుకోగలడనే తీర్మానానికి వచ్చేసాడు. అయితే మనము ఇప్పుడు ఈ రకమైన మానవుడు కొద్దిగా తనను తాను తగ్గించుకొని, ఎలాంటి పరిస్థితులలో కూరుకుపోయి ఉన్నాడో తేరి చూసుకోవాలని ఆశిద్దాం.

మానవుడు సాధించిన గొప్ప వాటిని తెలుసుకోవడానికి కేవలం మనం చరిత్రను పరిశీలించాలి. ఉదాహరణకు :- ప్రపంచ ఆదర్శక వెర్రి వేదాంతాలన్నీ - స్వర్గం గూర్చిన లౌకిక ఆలోచనల బట్టి వచ్చాయి. అసలు ఇవన్నీ చాలా బైబిల్ నియమాలను బట్టి ప్రారంభించబడ్డాయి, కాని దేవునికి బదులు మానవునికి ప్రతినిధిగా మార్చేసారు. దేవుడు తన పరిశుద్ధతను హీనపర్చుకున్నాడు. మావో వారు కోట్ల మందిని చంపారు. స్టాలిన్ కూడా అలానే చేసాడు. కంబాడియా పొలములు ఇంకా రక్త పాతముతో, ఆగని మరణ కాండలలో నిండియున్నవి. ఎందుకు ? ఇవన్నీ కూడా మానవుని ఆదర్శములు నెరవేర్చుట కొరకే.

వారి యొక్క విశ్వాసము వారిలోనే వుంటుంది. ఈ విధమైన తలంపు అనేది 'ఒకరిపై నమ్మకం ఉంచడం' లేదా 'ఆత్మగౌరవము' అను వాటిగా కొనసాగుతుంది. వారు ఏదో దానిని నమ్ముతున్నారు కనుక, ఆ నమ్మకం చేత జరుగుతాదని

విశ్వసించుచున్నారు. ఈ సొంత నమ్మకము వారి జీవితంలో కావలసిన దానిని పొందు కుంటారు అనే నమ్మిక పుట్టిస్తుంది. వారు ఎప్పుడు ఏది జరుగుతాది అనే దానిపై కేంద్రికరిస్తారు కాని, ఏది జరగదు అనే దాని గురించి ఆలోచించరు. వారిలో ఒక గ్రుడ్డి నమ్మకం చోటు చేసుకున్నందున వారి కొచ్చిన భయాన్ని తోలగించు కుంటారు. అయితే 'ఇందులో తప్పుఏముంది ?' అని మనం అడుగవలెను. తరువాత అంశానికి వెళ్దాం.

**2) లోక విశ్వాసం హృదయ పరిమాణాలలో ఎలా ఉంది ?**

మానవుడు మరియు అతని యొక్క లక్ష్యాలు ఏమీ మారలేదు కాని, వేగం పుంజుకున్నా యి. నిజానికి ఆధునిక పరికరాలు అనగా మనకున్న ప్రయాణ సౌకర్యాలు, సమాచారాలు, పద్దతులు మరియు సాంకేతిక పరిజ్ఞానం ఇవన్ని చాలా అద్భుతం. ఈ విధమైన మానవశక్తి గురించి వేల సంవత్సరాల క్రితమే చెప్పబడుట, చూస్తున్నాం. ఆదికాండం 11 :6 - 7 "ఇదిగో జనము ఒక్కటే, వారందరికీ భాష ఒక్కటే, వారు ఆ పని ఆరంభించి యున్నారు. ఇక మీదట వారు చేయదలచు ఏ పనియైనను చేయకుండా వారికి ఆటంక మేమియు నుండదు".

మానవుడు సహజంగా వారు చక్కగా చేయగలరని తలంచుచుంటారు. కొన్ని సందర్భాలకు అది సత్యమే. దేవుడే చెప్పాడు 'వారు చేయుదలచు ఏ పనియైన చేయకుండా వారికి ఆటంక మేమియు నుండదని'. అయితే దేవుడు ఎందుకు ఇంతటి అభివృద్ధికి ఒప్పుకొన్నాడు? అని ఆశ్చర్యం కలుగుతుంది. ఇది మాత్రం దేవుడు ఆపదలో పడ్డాడని కాదు. **దానియేలు 12:4** లో మనం చదువుతున్నం. - అంత్యకాలములో జనసంచారం వలన తెలివి అధిక మగునని. దేవుడు జ్ఞానము అధిక మగుటకు అనుమతిస్తాడు కాని ఆయనిచ్చిన సమయం వరకు మాత్రమే. ఒక వేళ పూర్తిగా అనుమతిస్తే మానవుడు గర్విష్టియై చివరికి దేవుడిని చూడాలని అధిగ మించాలని, పాప నియమాలను పోగొట్టాలని చూస్తాడు. కాబట్టి దేవుడు ఈ విషయంలో హద్దు పెట్టుట వలన మానవుడు ఇంకా కొంత కాలం జీవించి, నాశనమునుండి దూరంగా ఉండాలని కోరిక. మానవతావాదంలో ఇప్పటికి - పాతకాలానికి రెండు ప్రధాన సమస్యలు తలెత్తాయి.

**) వారి దర్శనము త్రోవతప్పింది.**

దేవుడు ఏదైతే ఆశించాడో, దాని ఛాయలోనే వేరే దానిని ఆచరించారు. ఒక నిజమైన పుష్పమును వారిచేతిలో ఉంచుకొని దానిని కాపాడుకొని, భద్రపర్చుకొనుటకు బదులు దాని చాయా చిత్రము కొరకు వెదుకు తున్నారు. మానవుని వెర్రితనమువలన సంపూర్ణంగా బైబిల్ విశ్వాసము, లౌకిక విధానంలోకి మార్చుచున్నారు. ఇదంతయూ వేరే దానితో దేవున్ని పోల్చుట ద్వారా దేవున్ని హీన పర్చుచున్నారు. బైబిల్ విశ్వాసము మాత్రం ధైర్యాన్ని, దృడమైన విశ్వాసాన్ని ఇస్తుంది ఎందుకంటే, దేవుడు ప్రత్యేక మైనది చేస్తున్నాడు కనుక, అలాంటి వారి యొక్క దృష్టి, మహిమ ప్రభువులోనే ఉంటుంది. మానవుని లౌకిక విశ్వాసం సొంత కార్యాలకు ఒత్తిడి సొంత ఘనతకు, సొంత లక్ష్యాలకు ఒత్తిడి తీసుకువస్తుంది.

**) వారి విధానం పాడైనది.**




చెప్పుకోవలసిన ఇంకొక సమస్య ఏదనగా ఈ మనుష్యులు దుష్టత్వంలో నిండినారు. దేవునికి వ్యతిరేక కార్యాలు జరిగించుట మాత్రమే కాదుగాని, ఇట్టి వాటిని జరిగించు మార్గాలు ప్రణాళికలు కూడా దుష్టత్వంలో నే నిండియున్నాయి


మానవున్ని క్లోనింగు చేయుట (ఒకేరీతిలో పుట్టించుట), చిన్న పిల్లల మెదడులోని కణాలను దొంగిలించుట, చెడు సంగతులను, దృశ్యములు అనగా అసభ్య చిత్రాలను, అధిక వడ్డీలతో కూడిన ధనార్జన, అను వాటికి స్వతంత్రత ఎక్కువ ఇవ్వడం, పేకాట, జూదము లాంటి దుష్ట క్రీడలను అనుసరించుట అను వాటిచే దుష్టత్వం చేస్తున్నారు. ***అవకాశం ఇస్తే ఇటువంటి లౌకిక చర్య బహు భయంకరముగా మారే అవకాశం ఉంది.*** ఈ 20వ శతాబ్దంలో వెలసిన వెర్రి సామ్యవాదిత్వములన్ని సామూహికంగా సమాధి చేయబడ్డాయి. హిట్లర్ యొక్క మిలేనియం కలలన్ని, తీవ్రతో కూడి, సదస్సులకు వాటి యొక్క ప్రణాళికలు అబివృద్ధి పరుచు కొవడానికి సహాయపడ్డాయి. ప్రణాళిక అన్నది మనుష్యునికి ముందు వచ్చినది.

**సారాంశము**

లోక విశ్వాసము, నాశనకరమైన మనిషిలో ఉన్నది. పాపియైన మనిషి పాపపు ప్రణాళికలు, అనగా నాశనముతో ముగిసే ప్రణాళికలు కలిగి ఉంటాడు. కాని బైబిల్ విశ్వాసం, అధిక కృప, ప్రేమ ఆనందం, సాక్షత్తు దేవుగి నుండి లోకానికి

# "నీతి మంతులు విశ్వాసం మూలంగా జీవించును"

సంస్కరణల కాలంతో మానవ ప్రపంచాన్ని పరలోక సంబంధ సత్యాలతో గ్రుచ్చినది. దేవుని రాజ్యమనునది మానవ ప్రపంచంలో ముద్రిత మైనది. ఏ విధమైన సందేహం లేకుండా లోకమంతా ఈ రకమైన సూక్ష్మంగా కనబడేదియు, మరియు నిష్ ఫలిత విధానాలతో గురిచేయబడ్డాదని చెప్పవచ్చు. దీని ప్రభావం మాత్రం అది ఉండాల్సినంత కంటె గొప్పగా ఏమిలేదు.




మనిషి యొక్క మెదడు లోకి దేవుని సత్యాలు ఏక్కలేదు కనుక కొన్ని విషాదాలు చోటుచేసుకున్నాయి. సహించలేక దేవుడే భూమికి వచ్చి, మానవుని జీవితాలను గొప్పగా తాకుట ప్రారంభించాడు.

అయితే మనం ఒకటి అడగాలి "సంస్కరణ అనేది ఎందుకు అంతటి ప్రభావం చూపింది?." అని. ఇప్పుడు మనం ఈ అంశంపై వ్రాయు బడి ఉన్న ప్రతులను వ్యతిరేకించుట లేదు గాని, వాటిని క్లుప్త పరుస్తున్నాము. అచ్చు యంత్రాల అభివృద్ధి, అనేక శాఖలుగా సత్యాన్ని వెల్లడి చేయుటకు ఉపయోగ పడ్డాది.

సంఘం యొక్క దుర్నీతి ఒక పెద్ద నల్లటి అడ్డుతెరవలె ఉండినుండున, దానివల్ల చిన్న జ్యోతిని మాత్రమే చూడగలగుతారు. అయితే అసలి విషయంలో మనం నడుం బిగించాలి, ఒక వేళ మనం తృణీకరిస్తే, ఇది మనిషిని మార్చగలిగిన సత్యాల వెల్లువను త్రోసివేసినట్లే. భావమేమనగా, ఈ విధ సత్యంచే మార్టిన్ లూథర్ మొదలు కొని అనేక సంస్కర్తలు నూతన ప్రపంచాన్ని తెరవగలిగారు. ఈ ఒక్క సత్యమే నూతన పంధాలలో ప్రయాణించి అనేక ఇతర సత్యాలకు తావునేర్పరచింది. దేవుని వాక్యం యొక్క సమృద్ధియైన ప్రత్యక్షత అనునది, తన ప్రజల హృదయాలలో ఒక గొప్ప జ్యోతిని వెలగించి, ఇంకా ఈ 21వ శతాబ్దంలో కూడా బలంగా కొనసాగుతుంది.

అయితే ఈ గొప్ప సత్యం ఏమిటి ? ఆ సత్యం "విశ్వాసం ద్వారా తీర్చి దిద్దబడడం" (నీతిమంతులుగా చేయబడడం). నీతిమంతులు విశ్వాసం మూలంగా జీవిస్తారు అను వాక్యం బైబిల్‌లో 4 సార్లు వ్రాయబడింది. కొత్త నిబంధనలోని మూడు భాగాలు కూడా, పాత నిబంధనలోనుండి వాడబడినదే. ముందు ముందు ఈ ఏకైక సత్యమును మనం కూడా అన్వేషించి, పునాది సత్యమును స్వీకరించి కొన్ని నిరీక్షణలతో సాగుదాము.

"నేను ఎంతగానో పౌలు పత్రికయైన 'రోమీయులకు వ్రాసిన పత్రిక' ను అర్థం చేసుకోవాలనుకున్నాను. ఆ ఆలోచన ఏమి నిలబడలేదు కాని ఒక భావం తెలిసింది. "దేవుని యొక్క నీతి", అని దానిని నేను ఎలా అర్థం చేసుకున్నానంటే - దేవుడు నీతి గలవాడు కనుక, ఆ నీతి, అవినీతిపరులను శిక్షించుటకు నీతియుక్తంగా పనిచేసింది అని. రాత్రిపగలు నేను అందులో సత్యం గ్రహించేవరకూ ధ్యానించాను. దేవుని యొక్క నీతి, కృప ద్వారా, దయ ద్వారా, మనలను విశ్వాసం మూలంగా నీతిమంతులుగా తీర్చుతాడని అర్థమయ్యింది. అప్పటినుండి నేను తిరిగి జన్మించాలని గుర్తెరిగి, పరదైసు లోనికి వెళ్ళే ఏకైక మార్గం వెదకాలనుకున్నాను. వాక్యం అంతా నన్ను నూతన అర్థంతో నింపింది. ఇంతకుముందు అయితే, 'దేవుని యొక్క నీతి' నన్ను అసహ్యంతో నింపింది, ఇప్పుడది వర్ణించలేని తీయనిదిగా గొప్ప ప్రేమగా మారింది. పౌలు యొక్క ఈ వాక్యభాగము నాకు ఒక 'పరలోక ద్వారము'గా మారింది. - మార్టిన్ లూథర్

ఈ చార్టు, క్రింద ఉన్న వాక్యాలలోని కొన్ని సమానతలను, అసమానతలను గుర్తించడానికినీ, అవి ఉపయోగించబడిన విధానం తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

| వాక్యభాగం | సందర్భం | ఉద్దేశ్యం | ప్రాముఖ్యత |
|---|---|---|---|
| హబక్కుకు 2:4 | నీతిగల మనుష్యుడు దేవుని మాట వింటాడు,గర్విష్టి మాత్రం దుష్ట ఆలోచనల చేత నడిపించబడతాడు. నీతిమంతుడు తన విశ్వాసంచేత నడిపించ బడతారు. | దేవుడు ఏ విధంగా బహుదుష్టులను ఉపయోగించుకొని తన ప్రజలకు హబక్కుకుకు జవాబు కావాలని. దేవుని నుండి దీనికొక జవాబుకొరకు అతడు ఎదురుచూశాడు. (2 :1) దుష్టులకు నీతిమంతులకు మధ్య భేదాలను బట్టి దేవుని యొక్క చిన్న సమాధానం కనబడుతుంది. గర్విష్టుడు తన దుష్ట కార్యాలను బట్టి శిక్షించబడతాడు. (తన దురాత్మ ). కాని దేవుడు నీతి మంతులను సంరక్షించి, తన విశ్వాసంను బట్టి కాపాడును. | కొన్నిసార్లు దేవుడు ప్రజలను శిక్షకు గురిచేయడాన్నిబట్టి అయోమయం చెందుతారు. విషాధాలు అర్థం చేసికొనుటకు కష్టంగా ఉంటాయి. ఈ విషయంలో జంకు లేకుండా ఉండాలంటే మనం ఎల్లప్పడూ 'నీతిమంతులు విశ్వాస మూలమున బ్రతుకుదురు' అను సత్యమును గుర్తించుకోవాలి. క్లిష్ట సమయములో కూడా వారు దేవుని యందు నమ్మికముంచాలి. |
| రోమా 1 : 17 | సువార్త అన్నది రక్షణ విషయమై దేవునిశక్తి యైయున్నది. అందులో దేవుని నీతి బయల్పరచ బడ్డది. చివరికి అది నీతి కర జీవితమును ఇస్తుంది. | అపొస్తలుడైన పౌలు ఈ వాక్యాన్ని ఒక ఉంగరంలోని వజ్రంలాగ ఉపయోగించాడు. రోమా పుస్తకం లాగానే. ఈ సత్యం వజ్రం లాంటిది. 'విశ్వాసం నుండి' అనేది క్రీస్తు ద్వారా పొందే రక్షణను సూచిస్తుంది. (1-4 అధ్యాయాలు), మరియు 'విశ్వాసమునకు' అన్నది క్రీస్తు నీతి ద్వారా పొందే నీతికర జీవితాన్ని సూచిస్తుంది. (మిగతా అధ్యాయాలు) విశ్వాసఫలము నీతియే. | పౌలు సువార్తలను, పత్రికలతో ఈ వచనముతో కలుపుతూ వాటి యొక్క అంతరార్థాన్ని చూపిస్తున్నాడు. మార్టిన్ లూథర్ విశ్వాసము వలన నీతిని పొందే గొప్ప సత్యముచే బలముగా కదిలించబడినాడు. |
| గలతీ 3 : 11 | విశ్వాసులు ధర్మశాస్త్రం వల్ల మాత్రం కాదు కాని విశ్వాసం వల్ల జీవించ మని నేర్పుతుంది. ధర్మ శాస్త్రం అనుసరించుట ద్వారా ఎవరూ నీతిమంతులు అవ్వరని ఋజువుచేస్తుంది. | అపొ, పౌలు, దేవుడు అబ్రహామును విశ్వాసమునుబట్టి ఏ విధంగా రక్షించాడు. అదేవిధంగా అన్యులు రక్షించబడ్డారు. అను దానిపై వాదన ఉపయోగించాడు విశ్వాసి ఎప్పడూ ధర్మశాస్త్ర సంబంధ క్రియలపై మగ్గు చూపడు. కాని క్రీస్తు స్వనీతిపై కేంద్రీక రించబడ్డ విశ్వాసంపై మగ్గు చూపును. ధర్మశాస్త్రం తృప్తిని కోరుతుంది. కాని అది తృప్తిని ఇవ్వలేదు. ఎందుకనగా ధర్మశాస్త్రానికి పూర్తిగా కట్టుబడి లేము కనుక. | మంచి పనుల ద్వారా నీతిని సంపాదించుట అనునది చాలా శక్తివంతమైన వాదన. మానవుడు తన స్వక్రియలనుబట్టి నీతిమంతు డవ్వలేదు. పౌలు ఈ వాక్యాన్ని ధర్మ శాస్త్రం ప్రకారం అన్న సాకుని నిర్మూలం చేయడానికినీ మరియు యూదులలోను, అన్యులలోను ఒకే రకమైన విశ్వాస విధానాన్ని స్థాపించుటకు ఉపయోగించాడు. |
| హెబ్రీ 10 : 38 | విశ్వాసులు ఎవరైతే శ్రమలు పొంది లేక సహించారో వారు విశ్వాసంలో ఫలిస్తారు. ఇక్కడ భవిష్యత్‌లో విశ్వాసం ద్వారా జీవిస్తూ విశ్వాసత కనబర్చు నిమిత్తం చెపుతుంది. | హెబ్రీ పత్రిక రచయిత దేవుని ప్రజలు శ్రమలలో మగ్గిపోవుటను చూస్తున్నాడు. వారిని ప్రోత్సహించుట నిమిత్తం వారికి మరియొకసారి విశ్వాసంలో జీవించుట అను అవసరతను జ్ఞప్తికి తెస్తున్నాడు. ఎడతెగక సాగిపోయే ఆవశ్యకత ఉన్నది. వారి గతాన్ని చూచుటకాదు గాని, ఇప్పడే విశ్వాసం కనపర్చాలి. | క్రైస్తవులు నీతిగా జీవించుట గురించిన ఆవశ్యకత మీద వాదన తెలివితక్కువది కాదు. ఒకవేళ శ్రమల వాతావరణంలో క్రైస్తవులు నీతిజీవితం జీవించాలంటే మన ఇష్టానుసార జీవితంలో వినోదభరిత సమాజంలో కూడా నీతిజీవితం జీవించవలసి ఉంటుందని స్పష్ట మగుచున్నది. |

నేను ఒక 'మంచి' క్రైస్తవ సంఘములోను, కుటుంబములోనూ పెరిగిన 21 ఏళ్ళ క్రైస్తవుడితో మాట్లాడినాను. మామూలుగా అతనిని క్రీస్తులో అతనికున్న విశ్వాసం అతనిని ఎలారక్షించిందో అనేది అతనికి తెలుసునోలేదో అని అడిగాను. అయితే అతను నేనుచెప్పిన దేవుడు పాపమునుచూచి చూడనట్లుగా ఉండడు అను మాటకు ఎంతగానో అయోమయం అయిపోయాడు. అతడు అన్నిపాపాలను శిక్షించును. ఈ సహోదరుడు ఎంతో తబ్బిబ్బయ్యాడు. అతడికి క్రీస్తు సిలువలో ఏమి చేసాడో వాటి మాటలు అర్థం చేసుకున్నాడు గాని, తన జీవితంలో వాటి అంతర్యాన్ని గుర్తించేకపోయాడు.


నాకు ఆధునిక సువార్తీకరణ విధానాన్ని బట్టి, ఒకవేళ దేవుని ప్రజలకు మనము అపకారం చేస్తున్నామేమో అనిపిస్తుంది. నన్ను సువార్తీకరణలో నైతికంగా, మరియు ఆత్మీయకంగా చేయు పొరపాట్లు గురించి రెండు కారణాలు చెప్పనియ్యండి. మొదటిగా, కృతజ్ఞతతో కూడిన విశ్వాసమును, సజీవ విశ్వాసంతో ఒకే విధంగా కాక వేరుపర్చినాము. ఈ అయోమయం ఎందువలననంటే మనం ఏమి చేసామో దానినే నొక్కి పలుకుతాము కాని ప్రస్తుతం ఏమి చేస్తున్నామన్నది కాదు (హెబ్రీ 10 : 38తో పోల్చుము) మనం ఇతరులను చూచి పౌలు పాపంలో బలహీనతగా ఉండి, క్రీస్తులో ఒప్పకున్ననూ వారిని వేలెత్తి చూపుతాము. ఒకసారి రక్షించబడ్డాము, ఎల్లప్పడూ రక్షించబడ్డాము. ఏది ఏమైనా కొన్నిసార్లు క్రీస్తురాజ్యంలో పాలు పంపులున్న అన్యులను ఎలా వక్కాణించుచున్నామో అర్థమవ్వడం లేదు. చెయ్యిఎత్తుట, క్రీస్తును విశ్వసించుటతో సమానం కాదు. క్రీస్తులో విశ్వాసి సంరక్షణ గురించి ప్రశ్నించుట అనునది నిశ్శబ్ధంతోను, ప్రశ్నించరాని సిద్ధాంతమైయున్నది. ఈలాంటి ప్రజలు ఈ వాక్యమును తప్పగా తర్జుమా చేస్తూ "నా నీతిమంతులు, వారి విశ్వాస పరిమాణాలను బట్టి జీవిస్తారు" అని మార్చుతారు. ఈ సమస్యను మనం మిశ్రమం చేస్తున్నాము కాని దేవుని నీతి గురించి ప్రకటించడంలేదు. రెండవది, మనం నిజమైన పశ్చాత్తాపమును ప్రకటించడంలేదు. అలా చేసినట్లయితే ఒక గొప్ప ఉజ్జీవమే, కన్నీళ్ళతో తెలుసుకుంటారు. అలాగ వారంతమందు మాత్రమే తగ్గించుకుంటాం కాని జీవితము కొరకు కాదు. మనము యేసుక్రీస్తులో దేవుని నీతి గురించి ఇవ్వబడినదానికి మాత్రమే దృష్టి సారిస్తాం. దేవుడు సంతోషంగా ఉంటే నేను సంతోషంగా ఉంటాను. ఏది ఏమైనా సువార్తీకులు చివరిజనాంగంపై పరిశుద్ధ గురించి మర్చిపోయారు. ఇప్పడు మనం సాధారణంగా "అదిసరే, ఇప్పుడు బలంగా ప్రయత్నిద్దాం" అనుమాట వింటాము. మనం నిజంగా నమ్మకస్తులైతే, ఇదంతా మనం గుర్తిస్తాం. దీనికి ముందు, అసలు ఇది ఎలా వదులుకున్నాం అంటే - మనం నీతిని - చట్టంతో పోల్చి అయోమయంలో పడుటవలన. నీతియుత జీవితాన్ని - మనం ఎలా వర్ణిస్తామంటే - మనకు మంచిదని తోచినదానిని చేయడమే అని అనడం ద్వారా. దాని ఫలితంగా ఒక భయంకర స్వభావం వచ్చినందున మనం సిగరెట్లు త్రాగలేదు. అందుకే పైమాటను మనం తప్పగా మార్చి "నా నీతివలన ఇతరులు విశ్వాసం మూలంగా జీవిస్తారు" అంటాము.

వారు హబక్కుకులో ఉన్న వాక్య భాగాన్ని తెలివిగా ప్రస్తావిస్తారు. అధైర్యపడవద్దు. దానిలోనే ఉండు దేవుడు తన ప్రజలను విడిచిపెట్టలేదు. కనుక నిజమైన విశ్వాసం ఉన్నవారు కూడా దేవుని్ని పోగొట్టుకున్నారు. లేదా దేవుడు వారిని భ్రష్టత్వానికి అప్పగించాడు. కాదు, కానేకాదు, దేవుడు ఇంకనూ తన కార్యాలను, అద్భుతాలను లోకానికి చేస్తున్నాడు. నీతి మంతులు విశ్వాసం మూలమున జీవిస్తారు. వారి చుట్టూ ఉన్న ఏ పరిస్థితి వారి యొక్క దృష్టిని దేవుని నుండి మళ్లించలేవు. లేక వారు గర్వించకుండా ఉండునా, ఎందుకనగా గర్వము మనం తిరస్కరించుదానిలో నిర్వరితంగా చేరుతుంది కనుక. (గలతీ 6:1).

మనం మన కాళ్లతో మనమే పడిపోవునట్లు చేసుకుంటున్నాం. ఎప్పుడైతే విశ్వాసం గురించి ప్రస్తావిస్తామో, అప్పుడు వ్యక్తిగత నీతి యొక్క అవసరతను పోగొట్టుకుంటాం. నీతి గురించి ప్రస్తావించినప్పుడు, అప్పుడు చట్టానికి పట్టుపడుతుంటాం. రోమా 1:17 లో పౌలుగారు చేసినట్లుగా మనయొక్క మనస్సులలో నుండి తీసి, పాతి పెట్టేయాలి.

# దేవుని యొక్క మహా విశ్వాస్యత

దేవుని విశ్వాస్యత గురించిన ప్రాముఖ్యమైన సత్యాలను కొన్నిసార్లు మర్చిపోతారు. దేవుని యొక్క మార్పులేని స్వభావాల నుండి ప్రణాళికల నుండి వెలువడిన విశ్వాస్యతను తలచుకోవడం చాలా అద్భుతమైనది. ఆయన యొక్క మార్పులేని వ్యక్తి, మార్పులేని నియమాలను నడుపును. మనం చూస్తున్నట్లుగా సూర్యుడు ప్రతిదినం ఉదయిస్తు, అస్తమించుట, సముద్రములు వృద్ధిచెందుట, క్షీణించుట. ఇవన్నిటిని బట్టి దేవుడు తన మానవాళితో పరస్పర సంబంధాలు కనబడుతున్నాయి. ఇవి నిజంగా విశ్వాస్యతను ఆచరణాత్మకంగా అవగాహన చేసుకోవాలంటే, మనయొక్క జీవితాలలోని పాపాలను స్మరించి, వాటిలో దేవుని మహా గొప్ప విశ్వాస్యత కనపర్చిన విధానం చూసుకోవాలి.




పరిస్థితులు ఒకేలాగ ఉన్నా లేక మంచిగా ఉన్నా, వాటి మార్పుకోసం దేవుని యొక్క ప్రమేయాన్ని, వ్యవహారాన్ని ఆశించం. ఉదాహరణకు, ఆయన ప్రమేయాన్ని తన దూతల ద్వారా మనతో కలిగి యుండం ఊహించలేము. జరుగుతూ దనిపించదు.

ఎవరికీ దేవుని యొక్క విశ్వాస్యత గురించి మాట్లాడవలసిన అవసరంలేదు. ఎందుకంటే, ఆయన విశ్వాస్యతను సవాలు చేసే పరిస్థితులకు ఏ విధమైన మార్పులేదు కాబట్టి. ఎవరెవరిని బట్టో దేవుడు మార్పుచెందడు.

ఆయన విశ్వాస్యత యొక్క సంపూర్ణ మహిమ ప్రభావములను కేవలం తిరుగుబోతు వాడైన మానవునితో ఆయన ఏర్పరచుకొన్న సంబంధాన్ని తలపోసుకొని అనుభవిస్తేనే అర్థమవుతుంది.

"నీతి మంతుడు లేడు, ఒక్కడును లేడు ,గ్రహించు వాడెవడూనూ లేడు, దేవుని వెదకు వాడు ఎవడునూ లేడు" (రోమా 3:10, 11)

దేవుని విమోచనాత్మకమైన ప్రణాళిక, ఆయన యొక్క కృప, పరిశుద్ధత, విశ్వాస్యత మొదలగు వాటిని తన సృష్టి అంతయూ చూసేలాగ అనుగ్రహించేలాగ అనుగ్రహించ బడ్డాది.

రాజైన సొలోమోను ఈ విధమైన దర్శనాన్ని దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమం. విషయంలో పొందుకున్నాడు. ఆయన తెలివిగా దేవుని యొక్క విశ్వాస్యతను తన అవిశ్వాస ప్రజలపై రావాలని ప్రార్థించాడు. సొలోమోనుకు మానవుని యొక్క అవిశ్వాస్యత గురించి తెలుసును. నిజానికి తన సొంత జీవితంలోనే అతడు చూసాడు. మానవుడు ఎన్నడూ విశ్వాస పాత్రుడు అవ్వలేడను సత్యం చేత సొలోమోను ఒప్పించబడినట్లు ఇందులో చూస్తున్నాం.

"వారు నీ దృష్టియెదుట పాపం చేసినప్పుడు (పాపం చేయనివాడు ఎవడునూ లేడు గనుక) ......" 2 దిన 6:36.

"పాపము చేయక మేలు చేయుచుండు నీతిమంతుడైన మానవుడు భూమిమీద ఒక్కడైననూ లేడు" ప్రసంగి 7:20. అని అంటున్నాడు.

సొలోమోనుది మానవుడు పాపం చేయకపోతే అన్న విషయం కాదు ఆయన పట్టించుకొనేది. మానవుని యొక్క అమాయకత్వాన్ని గురించి ఆయనకేమి భ్రమ లేదు. ఒకవేళ మానవుడు పాపం చేయకపోతే, దేవుని యొక్క ప్రమేయం మానవునిపై లేకపోవునేమో. ఏదీ మారదు. ఆయన యొక్క విశ్వాస్యతను చులకనగా తీసుకునేవారము. దేవునికి తెలుసు, మనుష్యుడు, తన జాతి, పాపంలో పడిపోతారని. అప్పుడే దేవుని విశ్వాస్యత కనపర్చవలసి ఉంది. నిజానికి, మనకంటే సొలోమోనుకి, దేవాలయం యొక్క నిజమైన ఉద్దేశ్యం బాగా తెలుసు. దేవాలయం అవసరం ఎందుకంటే, మానవుడు ఏ తప్పులేదు అనుకొని, దేవుని సముఖంనకు రాకుండా ఉంటాడు. అందుకే రావాలని దేవాలయం ఉంది, బలులు, అర్పణలు అవసరం, న్యాయవిధులు ఇవ్వబడ్డాయి, యాజకులు ప్రతిష్ఠించబడ్డారు. మొ॥వి. ఇవన్నీ ఎందుకంటే

మానవుడు పాపం చేసాడు, చేస్తాడు కూడా కాబట్టి. అయితే దేవాలయం ఉన్నది, మనం దేవుని విశ్వాస్యతను పొందుకోవడానికి అందులోనే విశ్వాస్యత బహుగా ఇవ్వబడతాది కాబట్టి అది ఉన్నది.

రాజైన సొలోమోను, దేవుని విశ్వాస్యత, అవిశ్వాసులైన ఇశ్రాయేలు ప్రజలపై ఉంచమని, దేవాలయ పతిష్టదినమున తగినట్లుగా ప్రార్థిస్తున్నారు (2 దిన 6).

6:1-17 వచనాలలో సొలోమోను దేవుని యొక్క విశ్వాస్యత తలపోసుకుంటున్నాడు. మూల పదం ఏమనగా 'నెరవేర్చెను'. ఇంకోమాటలో - ***దేవుడు వాగ్దానాలు నిలబెట్టుకున్నాడు*** అని అర్థం. ఇంగ్లీషు NAS బైబిల్‌లో నెరవేర్చెను అనుమాట 3 సార్లు కనబడుతుంది (4, 10, 5) నెరవేర్చెను. నింపబడెను అనునవి ఒకే పదం నుండి వచ్చినవి ఒకే అర్థం. 2 దిన 7:1 లో దేవుని మహిమ ఇల్లంతటిని నింపెను. అన్నది చూస్తున్నాం.

- సొలోమోను ఈ దేవాలయాన్ని దేవుని మందిరముగా చూసాడు కాని, సొంతదిగా కాదు. దేవుడు దీన్ని కట్టాడు. ఆయన ఏమంటున్నాడో గమనించండి - తన తండ్రియైన దావీదుతో దేవుడు ముందుగా సెలవిచ్చిన ప్రకారముగా వాటిని నెరవేర్చెనంటున్నాడు. సొలోమోను అసలు దేవుడు పూర్వం పలికిన మాటలను 5 - 7 వచనాలలో చూపాడు. దేవుడు మందిరాన్ని యెరుషలేములో కట్టతాడని, దావీదు ఆ రాజ్యాన్ని పాలిస్తాడని వాగ్దానం చేసాడు.
- సొలోమోను ఇంకా దేవుని విశ్వాస్యత గురించి వ్రాస్తున్నాడు, దావీదు సొంత కుమారుడు మందిరాన్ని కట్టతాడు అను వాగ్దానం కూడా తన ద్వారా నెరవేరిందని తన మాటలలో చెప్పాడు (2ది 6:10)
- సొలోమోను ఉద్దేశ్య పూర్వకంగా తన ప్రస్తావన తీసుకు రావడం లేదు. ఆయన కట్టాడు, కాని అతనికి తెలుసు వాగ్దానం చేసిన దేవుడే దానిని నెరవేర్చాడన్నది. 15వ వచనంలో అంటున్నాడు. (2 దిన 6:15).

కొత్తదానిని ప్రతిష్ఠించు విధానం ఇదే. మనం దేవుని యొక్క ఉద్దేశ్యంను అనుగ్రహమును నొక్కి పలకాలి పైన చెప్పినట్లుగా, సొలోమోను చాలా పెద్ద ప్రార్థనను చేసాడు. దేవుని మందిరమన్నది, దేవుని ప్రజలు ఎల్లప్పుడు, దేవుని ముందు దీన మనష్కులై, దేవుని దగ్గరకు తిరిగి రావాలని మరియు దేవుని వాత్సల్యమును వెదికే స్థలముగా తన ప్రజలకు ఉండాలని ప్రాకులాడుట చూస్తున్నాం.

సొలోమోను నిబంధనను అర్థం చేసుకున్నాడు. నిబంధన లేని ఆశీర్వాదాల గురించి ఎప్పుడూ మాట్లాడలేదు. ఆశీర్వాదమన్నది ఎవరైతే దేవునికి విధేయులై ఆయన నామమును మొరపెడతారో వారికే ఇవ్వబడ్డది. ఆయన ఎవరైతే ఎక్కువగా పడిపోయారో, తిరిగి పొందుకోవాలన్న వారి గురించే ఆలోచించాడు.

రాజైన సొలోమోను ప్రార్థన- ఆలయాన్ని ప్రతి కఠిన మానవునికి లేదా జాతికి ఒక ఆశ్రయంగా ఉండాలని మాత్రమే. మనం దీనిని జ్ఞాపకం చేసుకున్నప్పుడు, హిజ్కియా గురించి ఆలోచిస్తాం. తీర్పు వచ్చింది, కాని అది వాయిదా వేయబడినది ఎందుకనగా అతడు దేవునికి మొరపెట్టాడు కాబట్టి. తీర్పు చివరిలో వచ్చింది, అనగా దేవుడు అతనిని లెక్కచేయలేదని కాదు, కాని దేవుని పిల్లలు ఆయనకు మొరపెట్టలేదని. వారు మొరపెట్టి ఉండవల్సింది. అప్పుడు దేవుడు వారి పక్షమున ఉండెడివాడు. ఇది మాత్రం దేవుని దయ అక్కడ లేదనుట సాధ్యం కాదు. దేవుడు ఖచ్చితంగా ఎవరైతే ఆయన నామమును పిలుస్తారో వారి యెడల విశ్వాస్యత చూపుతాడు. అక్కడి సమస్య ఏమిటంటే, వారి యొక్క హీన దశలో కూడా, వారు దేవునిపైన ఉన్న విశ్వాసాన్ని కాపాడుకోలేక పోయారు.

**ఇప్పుడు మనం మిగతా 2వ దిన, 6వ అధ్యాయం చూద్దాం. ప్రతి భాగంలో మూడేసి భాగాలు ఎలా ఉన్నయో గమనించండి.**

1. పాపాన్ని బట్టి అతనిపై దేవుని శిక్ష (తీర్పు)
2. దీనత్వం అవసరత.
3. స్వస్థత కొరకు ప్రార్థన.

| తీర్పు | హృదయం మార్చుకొనుట | దేవుణ్ని పిలుచుట |
|---|---|---|
| సాధారణమైన (18-21) | నా సేవకులు ఈ స్థలము తట్టు తిరిగిచేయు విన్నపములను వినుటకై నా నామము అచ్చట ఉంచెదనని నీవు సెలవిచ్చిన స్థలమునందున్న ఈ మందిరము మీద నీ కనుదృష్టి రాత్రింబగళ్లు నిలుచుగాక. | నీ సేవకుడును, నీ జనులైన ఇశ్రాయేలీయులను ఈ స్థలము తట్టు తిరిగి చేయబోవు ప్రార్థనను నీవు ఆలకించుము, ఆకాశమునందున్న నీ నివాస స్థలమందు ఆలకించుము, క్షమించుము. |
| పొరుగువారియెడల పాపము (22-23) | ఆ ఒట్టు ఈ మందిరము నందుండు నీ బలిపీఠము ఎదుటికి వచ్చినప్పుడు. | నీవు ఆకాశమునందు విని, నీ దాసులకు న్యాయం తీర్చి, హాని చేసినవాని తలమీదికి శిక్ష రప్పించి, నీతిపరుని నీతి చొప్పున వానికిచ్చి వాని నీతిని నిర్ధారణ చేయుము. |
| పాపం వలన శత్రువుల ఎదుట అపజయం (24-25) | వారు నీ యొద్దకు తిరిగివచ్చి నీ నామమును ఒప్పుకొని, ఈ మందిరము నందు నీ సన్నిధిని ప్రార్థించినయెడల. | ఆకాశమందు నీవు విని, నీ జనులైన ఇశ్రాయేలీయులు చేసిన పాపమును క్షమించి, వారికిని, వారి పితరులకు నీవిచ్చిన దేశమునకు వారిని మరలా రప్పించుదువుగాక. |
| కరవు, తెగులు, గాల్పు దెబ్బ, చిత్తపట్టుట, మిడతలు, చీడపురుగులు శత్రువు, బాధ, రోగము (28-31) | నొప్పి గాని, కష్టముగాని అనుభవించుచు, ఈ మందిరము తట్టు, చేతులుచాపి చేయు విన్నపములన్నియు, ప్రార్థనలన్నియు చేయునపుడు. | అపుడు నీ నివాస స్థలమైన ఆకాశము నుండి నీవు ఆలకించి క్షమించి, నీవు మా పితరులకిచ్చిన దేశమందు వారు తమ జీవిత కాలమంతయు నీయందు భయ భక్తులు కలిగి, వారి సకల ప్రవర్తనకు తగినట్లు ప్రతిఫలమును దయచేయుదువు గాక. |
| దూర దేశము నుండి వచ్చి - విన్నపము చేసినప్పుడు (32-33) | వారు ఈ మందిరము తట్టు తిరిగి విన్నపము చేసినప్పుడు. | నీవు నీ నివాస స్థలమగు ఆకాశము నుండి నీవి వారి ప్రార్థన సంగీకరించి, నీ జనులగు ఇశ్రాయేలీయులు తెలిసికొనునట్లు భూజనులందరును నీ నామమును తెలిసికొని నీయందు భయభక్తులు కలిగి నేను కట్టిన ఈ మందిరమునకు నీపేరు పెట్టబడెనని గ్రహించునట్లుగా ఆ అన్యులు నీకు మొర్ర పెట్టిన దానిని నీవు దయ చేయుదువు గాక. |
| మార్గమందు తమ శత్రువులతో యుద్ధము చేయునప్పుడు (34 - 35) | నీవు కోరుకొనిన ఈ పట్టణము తట్టును, నీ నామమునకు నేను కట్టించిన ఈ మందిరము తట్టు తిరిగి విన్నపము చేసిన యెడల. | ఆకాశము నుండి నీవు వారి విన్నపమును ప్రార్థనను ఆలకించి వారి కార్యమును నిర్వహించుదువుగాక. |
| వారు పాపము చేసి, చెరనట్టబడినపుడు (36-39) | తాము చెరలోనున్న దేశమందు పూర్ణ హృదయముతోను పూర్ణ ఆత్మతోను నీ యొద్దకు మళ్ళుకొని, తమ పితరులకు నీవిచ్చిన తమ దేశం మీదికిని, నీవు కోరుకొనిన ఈ పట్టణము మీదికిని, నీ నామ ఘనత కొరకు నేను కట్టించిన ఈ మందిరము మీదికిని మనస్సు త్రిప్పి విన్నపం చేసినయెడల | నీ నివాస స్థలమైన ఆకాశము నుండి నీవు వారి విన్నపమును, ప్రార్థనను ఆలకించి వారి కార్యమును నిర్వహించి, నీదృష్టి యెదుట పాపము చేసిన నీ జనులను క్షమించుదువు గాక. |

**ముగింపు :**

ఏవిధంగా తన ప్రజలకు దేవుడు విశ్వాసనీయంగా ఎల్లప్పడూ ఉంటాడు అన్నది ఈ ప్రార్ధనలోని జ్ఞానంతో కూడిన అంశం. ఈ విశ్వాస్యత ఎక్కువగా తన ప్రజలు విశ్వాసం చూపలేని సమయాలలో కనబడుతుంది. అయితే వారికి అవసరమైనది మాత్రం తగ్గింపు మనస్సు, దేవునితట్టు తిరుగుట, ప్రార్థించుట.

ప్రజలు దేవునికి విధేయత చూపితే, మంచిగా ప్రవర్తిస్తే వారికోసం సొలోమోను దేవుణ్ణి కొన్ని మేలులు అడగడం లేదు, అవకాశాలు ఇమ్మని కోరడం లేదు. ఈ విధమైన విశ్వాస్యత, దేవుని ప్రజలు కాబట్టి వారిమీద ఎప్పుడూ ఉంటాది. అద్భుతమైన, ఆశ్చర్యమైన అధిక కృప భవిష్యత్తులో కూడా చూపబడుతుంది. దేవుని ప్రజలుకు ఎల్లప్పడూ దానిని ఆధారము చేసుకున్నారు. వారు ఒకవేళ అనేకరకాలైన దుష్కార్యాలు చేసియుండవచ్చు, కాని ఒకవేళ వారు వాటినుండి వైదొలగి నట్లయితే, అప్పుడు నిరీక్షణ ఉంటాది. అదే దేవుని యొక్క మహదైక విశ్వాస్యత.

> **అన్వయం**
>
> మనమెక్కువగా పావం చేశామని ఎప్పడూ చెప్పకూడదు. లేదా దేవుడు నన్ను విడిచిపెట్టేశాడు అనకూడదు. దేవుని యొక్క విశ్వాస్యత, క్షమాపణలను మనం మన దీన హృదయములను బట్టి ఆయనవైపు తిరుగుటను బట్టి పొందుకోగలము.
>
> ఆయన మరణము ద్వారా మన వ్యక్తిత్వాన్ని విడిచిపెడతాడు మాత్రమే.

రాజైన సొలొమోను చివరిలో (42), "తన సేవకుడైన దావీదుకు చేసిన కృపలను జ్ఞాపకం చేసుకోమని" వేడుకుంటున్నాడు. సొలొమోనుకు తన విశ్వాసములో చాలినన్ని రంధ్రాలున్నాయి ప్రభువుని తెలుసుకొనుటకు. దేవునియొక్క నిజమైన ఆశీర్వాదాలు ఆ దినాలలో ఆయనమీదకు వచ్చాయంటే అవన్నీ ఆయనయొక్క విశ్వాసాన్ని బట్టే కాదు కాని దావీదు యెడల దేవునికున్న విశ్వాస్యతను బట్టేనని సొలొమోనుకు కూడా తెలుసు. దావీదు విశ్వాసం గలవాడు, దేవుని హృదయానుసారుడు. కొద్దికాలములోనే ఇది నెరవేర్చబడుట, దావీదు వంశమునుండి యేసుక్రీస్తు మెస్సీయగా వచ్చుట చూసాం. (యేసేపు మరియు మరియ నుండి కూడా).

మనకు తెలుసు ఈ ప్రార్ధన దేవునిచే అంగీకరించబడినదని, దేవుని మహిమ బలిపీఠముపై ఉన్నవన్నిటినీ దహనం చేయబడినదానిని బట్టి దేవుడు ఇష్టపడినట్లు (7 : 1), ఇదే విధంగా, పాపమునకు క్షమాపణ నిత్యము ఉంటుంది ఎందుకనగా క్రీస్తుయొక్క బలిదానమును దేవుడు అంగీకరించడు కాబట్టి. మనమందరము దీర్ఘ దీనమనస్సు కలిగి ఉండి మనం పాపాలు చేస్తున్న సమయంలో క్రీస్తులో ఆశ్రయం కలిగి జీవించుదాం. సిలువ అన్నది దేవుని మహదైక విశ్వాస్యతకు గుర్తు.

# "విశ్వాసానికి సంబంధించిన పదాలను చదువుట"

విశ్వాసం అను బైబిల్ పరమైన మాటకు, ఆ అంశానికి తగిన సరియైన అవగాహన పొందుట చాలాకష్టం. విశ్వాసం అను మాట సుమారు 230సార్లు బైబిల్‌లో వాడబడినది. వీటిలో ఆశక్తికరంగా అనేకసార్లు పాత నిబంధనలోనే వాడబడినది. వేరే తర్జుమాలో 2 (KJV) నుండి సుమారు 10కి పైగా (NIV) , అయితే వీటిలో విశ్వాసాన్ని పోగొట్టుకోవడం అనే అర్థంతో ఉపయోగించబడినది. ఈ తేడా బయల్పరచేది ఏదనగా హెబ్రీ బాషలోని పాత నిబంధన, గ్రీకు బాషలోని క్రొత్త నిబంధనల్లోని తేడాను చూపిస్తుంది.

## క్రొత్త నిబంధన గ్రీకు వాడకం :

హెబ్రీ ప్రజలు భూమికి క్రిందలో ఉన్నారు. వారిమాటలు వేదాంతపరమైనవికాదు కాని ఆచరణాత్మకమైనవి. నూతన నిబంధనలోని గ్రీకు భాష, గ్రీకు వేదాంతులచే ప్రభావితం చేయబడ్డాది, పాలస్తీనాలో కూడా. వారు ఎక్కువ వేదాంతపరమైన పదజలాలు, తలంపులు ఉపయోగించారు. ఈ విషయంలో పాత నిబంధన 'విశ్వాసము'ను ఉపయోగించుటలేదు కాని మూలపదమైన 'విశ్వాస్యతను' ఉపయోగిస్తుంది. వీటికి వ్యతిరేకంగా నూతన నిబంధనలో వాడబడినది. 'విశ్వాసము' ఉపయోగించబడినది. దీనిని పట్టిక రూపంలో ఇస్తున్నాను.


| న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిల్ (NASB) | పా.ని. | కొ.ని. | మొత్తం |
|---|---|---|---|
| విశ్వాసం | 4 | 228 | 232 |
| విశ్వాసం గల / విశ్వాస్యత | 82 | 47 | 129 |

అధిక ఆసక్తికరమైన విషయమేమంటే, అసలైన పదాలు ఉపయోగించుట. విశ్వాసము, విశ్వాస్యత అను అంశము 'పిస్టోస్' అను గ్రీకు వాడకం నుండి వెలువడింది. ఈ 'పిస్టోస్' అను పదము సామాన్యముగా విశ్వాసము, విశ్వాస్యతగా అనువదింపబడినది. ఇది ఎపిస్టోమోలజీ లో కనుగొంటాము. మీరు ఎక్కడికి వెళ్ళిన, మీరు సునాయాసంగా విశ్వాసమును. విశ్వాస్యతతో మిశ్రమం చేయగలం. ఇది ఒక వ్యక్తి విశ్వాసం గురించి సరిగా చదివినవాడైతే చేయగలడు.

## కలిసిఉన్నవి :

మొదటిగా, మనము విశ్వాసము, విశ్వాస్యత అనునవి కవల పిల్లవవలె కలిసిఉన్నవని తెలుసుకోవాలి. ఒకవ్యక్తి యొక్క విశ్వాస్యత, వారి యొక్క విశ్వాసముపై ఆధారపడి ఉంటుంది. మనం కొన్నిసార్లు మనిషి యొక్క దానము - గుణముకు సంబంధం లేదనుమాట వింటుంటాం. ఇది మామూలుగా, ఒక క్రైస్తవ నాయకుడి గురించి ఎవరైనా ఆలోచించినప్పడు, అతడు అవినీతిలో మునిగిపోయి లేదా విడాకులు తీసికొన్నప్పడు ఈ విధముగా అంటుంటారు. కాని మనం, గుణానికి సంబంధించిన సమస్యలే, విశ్వాసపు సమస్యలుగా చూడాలి. నిర్దయ గల ప్రమాణాలను సరియైన నిర్ణయాలు తీసుకొనుటకు సహాయపడేవిగా ఉపయోగించాలి. మనయొక్క భావాలు తారుమారైనాసరే.

## ఇచ్చి పుచ్చుకొనదగినవి :




రెండవదిగా, వాక్యాల లోతులకు వెళ్ళేకొలదీ, అనేకమైన గూడార్థాలను సంపాదించగలము. ఉదాహరనకు చిన్న వాక్యం 3. యోహాను 5, "ప్రియుడా, వారు పరదేశులైనను, సహోదరులుగా ఉన్నవారికి, నీవు చేసినదెల్లా విశ్వాసికి తగినట్లుగా చేయుచున్నావు". దీనికి బదులు ఇంకా మూలభాషలో "విశ్వాసమును ఆచరించుట" లేదా "నమ్మకత్వము ఆచరించుట" లేదా "నిజాయితీ కనపర్చుట" గా అనువదించవచ్చు. విశ్వాస్యత అంటే నిజానికి విశ్వాసపు కార్యము. మనము దేవునికి విధేయత చూపిస్తున్నట్లయితే అప్పడు మనకు విశ్వాసము అవసరము. ఈ కార్యాలు మనం ఎందుకు చేస్తామంటే, మనం ప్రభువును విశ్వసించి, నమ్ముదుము కనుక. కార్యాలు నుండి విశ్వాసమును దూరము చేయునవన్నీ మాయమగును. ఈ విషయములో విశ్వాసం మాటల మధ్యగల పాత వాదనను బాగా అర్థం చేసుకోవాలి. విశ్వాసం అంటే, పనులు (కార్యాలు). ఇదే విశ్వాస్యత.

**కలుపునది :**

మూడవదిగా 'నమ్ముట' అను క్రియాపదమును క్లుప్తముగా చూసినట్లయితే, నమ్మకము, విశ్వాసముంచుటతో సమానముగా గుర్తిస్తాము. కాని ఇంగ్లీషులో, విశ్వాసంతో అని అనము కాని వాటికి బదులు నమ్మకం, నమ్మిక అను మాటలు ఉపయోగిస్తాము. ఇవన్నీ గ్రీకులో ఒకటే (పిస్టెయూ). మరలా ఇది విశ్వాసమును, నమ్మిక కొరకు క్రియలు అనుదానినుండి వేరుచేసే అవివేకమును రుజువు చేస్తుంది. అవన్నీ కలిసే ఉన్నవి. విశ్వాసమంటే నమ్మడం, దానిలో నమ్మకం ఉంచడం, నమ్మతంగా ఉండడం. మనం ఏది నమ్ముతామో అదే మనలను చేయిస్తుంది. విశ్వాసం అంటే ఏదో ఒకరు ఒప్పుకొనుట కాదు. నేను ఒకటి నమ్మితే అది నన్ను మలుచుతుంది అని.

> "నీవు నీతియైన దేనిని నమ్ముచున్నావో అన్నది విషయం కాదు. కాని నమ్ముము" ప్రజలు ఈలాగు చెబుతారు. ఎందుకంటే వారు సత్యాన్ని నమ్మరు. పరమ సత్యం లేదు. వారి దృష్టిలో నమ్మదగినదంటూ ఏదీ ఉండదు.

పాత నిబంధన, వాడుక కూడా చాలా ఆసక్తిదాయకం. ఒక హీబ్రూ క్రియాపదము (ఆమన్) మరియు దీని మూలము (ఎమునాహ) అనునవి అనేక పద సముదాయాలుగా అనువదించబడినవి. మనం వీటిని ఇంకొక చోట అనగా సత్యం, నిజం, వాస్తవం అను అర్థాలు వచ్చిన పదాలు చూస్తాం. ఇక్కడ మనం వీటియొక్క ఉప అర్థాలవైపు దృష్టిస్తున్నాం. విశ్వాసనీయంగా ఉండుట, నమ్మదగిన మరియు విశ్వాసపూరితమైన అనువాటిని. ఇంకొక మాటలలో నిజమైనవాడుగా ఉండుట, నమ్మకస్తుడుగా చేస్తుంది. ఒకవేళ ఇది వాస్తవమయితే అప్పుడది నమ్మదగినది. ఈ దినాన పెద్దమొత్తంలో ప్రజలు ఈ విధంగా అంటుండడం చూస్తున్నాము. "నీవు నీతియైనది ఏది నమ్ముచున్నావో అన్నది విషయం కాదు, కనుక నమ్ముము". ఇలాగు ప్రజలు చెబుతారు. ఎందుకంటే వారు సత్యాన్ని నమ్మరు. సర్వసత్యం లేదు. వారి మనస్సులలో నమ్మదగినదంటూ ఏదీ ఉండదు. ఇందును బట్టి వారు నమ్మిన దానిని ఎందుకు విషయంగా తీసుకోరో చూస్తున్నాము.

ఏది ఏమైనా, మనం వాక్యాలలో కనుగొన్నదానికి, ఈ పైవాటికి చాలా వ్యత్యాసం ఉంది. దేవుడే సత్యం. దేవుడు విశ్వాసనీయుడు. దేవుడు నమ్మదగినవాడు. మనం ఆయనలో మన నమ్మిక ఉంచగలము, ఉంచాలి. ఆదాము పాపము చేసినప్పడు అతడు నమ్మడం ఆపేసాడు. యేసుక్రీస్తు ద్వారా, మన విశ్వాసాన్ని ఆయనలో తిరిగి కనపర్చగలము. నమ్మదగలేనివానియందు నమ్మకం ఉంచినందుకు, మన విశ్వాసం ఆయనలో ఉంచుతాము. ఇందుచేతనే ఒక క్రైస్తవుడు విశ్వాసముచేత దేవునితో సరిచేయబడడం మాత్రమే కాదు గాని, విశ్వాసము వలన దేవునితో తన నడతను క్రమముగా మెరుగుపర్చుకుంటాడు. విశ్వాసం అంటే విశ్వాసనీయుడైనవానియందు నమ్మిక ఉంచుట. పాత నిబంధనలోని రెండు సంబంధిత వచనాలు చూద్దాం.

**ఆదికాండం 15 : 6 :-** ఇది సువార్తపరమైన విశ్వాసమును అర్థం చేసుకొనుటకు తాళముగా ఉన్నది. అంతేకాక హబక్కుకు యొక్క, పౌలు యొక్క "నీతిమంతులు విశ్వాసం మూలమున జీవించుదురు" అను ఉచ్ఛరణ ఈ ఆదికాండం లోని పునాది వాక్యం ద్వారా వెలువడినట్లు కనబడుతుంది. మరలా, ఇది కేవలం వాక్యం కాదు (వాంగ్మూలం కాదు) కాని జీవితం యొక్క విశ్వాసప్రమాణం.

"అప్పడతడు దేవుని నమ్మెను. ఆయన అది అతనికి నీతిగా ఎంచెను".

ఇక్కడ మనం **విశ్వాసం** అన్నది నీతితో కలువబడి ఉన్నట్లు చూస్తున్నాం. యెహోవా (దేవుడు)యందు అబ్రహాముకున్న విశ్వాసం, దేవుడు గుర్తించుటకు లేదా అబ్రహాము నీతిని లెక్కించుటకు కారణమైనది. మన పిలిచే పౌలు వేదాంతము ఖచ్చితంగా అబ్రహాము వేదాంతంగా పిలువబడుతుంది.

అబ్రహాము విశ్వాసం ఉంచినప్పటికీ దేవుడే నిజంగా అతనిలో నీతిని నింపినాడు. లేదా అబ్రహాము ఘనతను దేవుడే నిర్ణయిస్తున్నాడు. ఇదే విశ్వాసం వలనైన నీతికి మూలము.

అనేకులు ఆశ్చర్యపడుతుంటారు, రక్షించబడాలంటే ఎందుకు నమ్మాలి, విశ్వాసం ఉంచాలి అను విషయానికి . మనంచూస్తు న్నాం. అబ్రహాము పరిపూర్ణుడైనవాడుకాడు. ఆయన వంశాచారము గానైన నీతి మంతుడు కాడు. దేవునితో

సహజంగా పంచుకోవడానికి ఆయన దగ్గర ఏమీలేదు. ఆయన నీతిని దేవుని నుండి పొందుకున్నాడు. అది అతనికి ఇవ్వబడినది. అయితే కొన్ని శతాబ్దాల తరువాతే, దేవుడు వ్యక్తులకు నీతిని ఇచ్చుటలో గల కారణం మనకు అర్థమయ్యి ఉండవచ్చు. దేవుడు మోసగించడు. పాపాన్ని చూచి చూడనట్టుగాను ఉండడు. దానికి బదులు, ఒక మార్పు చేసాడు, అది నీతిలేని వారి కొరకు, తన నీతిగల కుమారుడు ద్వారా తన ప్రజలకు బదులు క్రీస్తును మరణింపజేసాడు. మనపాపాల యొక్క మరణ శిక్షను ఆయన పై మోపి ఆయన యొక్క నీతిని మనకు అందించాడు. ఈ కారణం చేతనే ఒక క్రైస్తవుడైన వాడు క్రీస్తులో ఉంటాలి. మార్పు చేయబడ్డది కాని ఎవరైతే క్రీస్తులో ఉంటారో వారే రక్షించబడతారు. మనం ఆయనను విశ్వసించి, నమ్మిక ఉంచితేనే క్రీస్తులో భాగమవుతాం.

ఉన్నవాటిలో ఇంకొక వాక్యభాగం గుర్తించు కొవాలి, ఎందుకంటే దీనిలొని మాదుర్యము వలన. ***యెషయా 25:1*** లో ఈలాగుఉంది "యెహోవా నీవే నాదేవుడవు, నేను నిన్ను హెచ్చించెదను, నీ నామమును స్తుతించెదను, నీవు అద్భుతములు చేసితివి, సత్యస్వభావము (సంపూర్ణ విశ్వాస్యత) నను సరించి, నీవు పూర్వ కాలమున చేసిన నీ ఆలొచనలు నెరవేర్చితివి"

యోషయా దేవుని స్తుతించుటలోను, పొగడుటలోను ఉప్పొంగిపోయాడు. దేవుని యొక్క విశ్వాస్యత, తన పూర్వకాల ఆలోచనల నుండి ప్రస్తుత సమయం వరకు అద్భుతంగా పని చేయుట చూస్తున్నాడు. హీబ్రూ కనుక చదవినట్లయితే సంపూర్ణ విశ్వాస్యత, స్వభావము అన్నది నిజముగా, 'విశ్వాస నిశ్చయత'గా ఉనది. నమ్మకము అను పదమునకు రెండు హీబ్రూ పదాలు ఒకదానికి కొకటిగా వాడబడ్డాయి. (1) ఆయన విశ్వాస్యతలో ఆయన నమ్మకమైనవాడు. ఆయనలో ఏవిధమైన చిన్నపాటి మచ్చ అయినా, కళంకమైన విశ్వాస్యతలో లేదు. ఆయన సర్వదా విశ్వాసనీయుడు, ఆయన మాట ఖచ్చితమైనది మరియు నమ్మదగినది.

**సారాంశము :**

ఈ క్లుప్త అధ్యయనం ద్వారా, విశ్వాసం, నమ్మకం అను పదాలకు ఉపయోగించ బడిన పదాలను బట్టి, మనం యెషయా యొక్క స్తుతి, కృతజ్ఞత అర్పించిన విధములో మనం కూడా చేరుటకు ప్రోత్సహించబడినాము. నిజముగా ఆయన లాంటి దేవుడు లేడు. లోకము ఏ విధమైన నిరీక్షణ లేనిదిగా స్మశాన భూమిలో తిరుగులాడుచున్నది. కాని ఎవరైతే దేవుని ఎరిగి ఉంటారో వారికి ఆయన విశ్వాస్యతలో గట్టి నమ్మకం ఉన్నది. ఆయన మార్పులేని వాడు. "కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను ప్రేమించి తన ఆజ్ఞలను అనుసరించి నడుచుకొనువారికి తన నిబంధన స్థిరపర్చువాడును, వేయి తరముల వరకు కృపచూపువాడును, నమ్మతగిన దేవుడనియు ..... (ద్వితియోప 7 :9-10 )

# "విశ్వాసమును విశ్వాస్యతగా అభివృద్ధి చేసుకొనుట"

ఫిలిప్పీ 2:3 ఆధారంగా

> కక్ష చేతనైననూ వృధాతిశయము చేతనైననూ ఏమియూ చేయక, వినయమైన మనస్సు గలవారై ఒకనినొకడు తనకంటే యోగ్యుడని యెంచుచూ, మీలో ప్రతివాడునూ తన స్వంత కార్యములను మాత్రమే కాక ఇతర కార్యములను కూడా చూడవలెను. క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగి యుండుడి.
>
> ఫిలిప్పీ 2:3-5


**మన విశ్వాసం, విశ్వాస్యతను పెంపొందిస్తుంది, మననమ్మకాలు - మన కార్యాలను, విధానాలను మలుచును.**

మనం ఉన్నపాటున, లేదా తెలియకుండానే విశ్వాస్యతలో ఎదిగిపోలేము. దృడత్వము, నమ్మకము, విశ్వసనీయత అను మాటలకు తగిన జీవితమే మనలను గుణవంతులను చేస్తుంది. ఇవి ఆత్మఫలములైన, ప్రేమ, విశ్వాసము, దీర్ఘ శాంతము మొదలగువాటి నుండి వెలువడుతాయి. అయితే కలహములతో, ఈ విషయాలలో ఏలాగు ఎదుగగలము ? ఫిలిప్పీ 2:3లో ఒక వాక్యమును ఉపయోగిద్దాం.

**"వినయ మనస్సు గలవారై, యొకనినొకడు తనకంటే యోగ్యుడని యెంచుము"**, దీనిని మాదిరిగా ఉంచుకొందాము.

మనయొక్క ప్రవర్తన బాగుపర్చుకోవడానికి ఈ వచనము మనకు చాలా త్వరితముగా ప్రోత్సాహాన్నిస్తున్నట్లు చూస్తున్నాం. అంతగా ఇది పని చేస్తుంది. వాక్యము మన మనస్సులకు ఒక కేంద్ర బిందువు అవుతుంది. మాటలను ఆటంకములను వివేచించగలగాలి. అయినా వీటిని చేయుటలో కొన్ని సమస్యలు ఎదరవ్వ వచ్చును. అయినప్పటికినీ ముందుకు సాగాలి. నీ గర్వమును ఇందులోకి రానివ్వకుండా చూడాలి. బదులుగా సత్యాన్ని ప్రశస్తమైనదిగా, మంచిదిగా అంగీకరించాలి. గతంలో ఏమి జరిగించివున్న, అనుభవించినా, వాటికి భిన్నంగా వీటిని నీ జీవిత భాగముగా ఉంచుకోవాలి . అలా నేర్పుమని ఆత్మను అడుగుదాం. నీవు వాక్యము కొరకైన గొప్ప అవసరతలలో ఉన్నావనియు నీ జీవితమును మలచమనియు ఆయనతో చెప్పాల్సి ఉన్నది. నీకు సహాయం చేయమని అడుగు లేకుంటే వాక్యము నీలో పని చెయ్యదు కనుక. దీనిపై ఒక లైనును ధ్యానించుదాం, "ఒకనినొకడు తనకంటే యోగ్యుడని ఎంచి గౌరవించుకొనుడి" మన ఆలోచనలు కూడా ఈ విధంగానే ఉండాలి.

ప్రభువా, మాలో ప్రతీవారము దీనిని చేయాలని కోరుతున్నావు. ఇందులో నేను కూడా ఉన్నాను. నీవు నన్ను మారాలని కోరుతున్నావు. నేను ఎక్కువగా క్రీస్తులాగా ఉండాలని కోరుతున్నావు. నీవు ఆశించే విషయాలు అత్యున్నతమైనది. ఏ విధంగా నన్ను నీవు, యేసు జీవితంలో ఎదుర్కొన్న రీతిగా నన్నునూ ఎదుర్కోవాలని కోరుతున్నావు ? నీవు నన్ను క్రీస్తువలె ఉండులాగున పైకి ఎత్తుచున్నావు. ప్రభువా నేను వెళ్లవలసి దూరం ఇంకా ఉంది. దయతో నాకు సహాయం చేయి.




ఈ రోజు నేను తీసుకోవలసిన నిర్ణయం 'యొకనికొకడు తనకంటే యోగ్యులుగా గుర్తించుట', అని నేను తెలుసుకున్నాను. ఇది చాలా సవాలుతో కూడినది. నేను ఈ సమయంలో తృణీకరిస్తున్న ముగ్గురుని జ్ఞాపకం చేసుకుంటున్నాను. వారిని నేను గౌరవించడం లేదు. వారిని తక్కువగా చూస్తున్నాను. వారి మధ్య పనిచేయునపుడు నేను గర్వమును చూపించినాను. ఓ ప్రభువా దయచేసి, యేసుక్రీస్తు ద్వారా నన్ను క్షమించు. ఇప్పుడు నేను ఎంత నిర్దయతో వారితో ఉన్నానో చూడగలుగుతున్నాను.

వాటిని నా నుండి దూరపర్చాలని కోరుకుంటున్నావు. నాకు తెలుసు ఇంకొక ఆలోచనను కూడా నా మనస్సులో ఉంచాలనుకుంటున్నావని. ప్రతి ఒక్కరితో సరేలే అనే భావంతో చూడడం నీవు కోరుకోవడం లేదు. కొన్నిసార్లు ఈలాగు నేను నా కుటుంబస్తుల ఎడల చేస్తుంటాను. వారిని మన వారూ కద అని ఫర్వాలేదు అనుకుంటూ ఉండేవాడిని. వారి యెడల సరిగా చేయలేకపోయాను. వారు కూడా నా గురించి అలాగే భావించేవారు. అనేకసార్లు జరిగింది. పక్షపాతంగా వ్యవహరించాను. కొన్ని మినహాయింపులు నాలో ఉండేవి. అయితే ఇప్పుడు నన్నుకంటే ఎక్కువగా, వాటి గురించి ఆలోచించమంటున్నావు. అనగా ఇప్పుడే వారికి ఏవిధంగా సహాయం చేయగలనోనని సిద్ధపడమంటున్నావు. వారు ఒంటరితనంలో ఉన్నప్పుడు నేను వారితో సమయం గడపమని కోరుతున్నావు. వారిని ఒక ప్రత్యేకమైన వారిగా తలంచమంటున్నావు. ప్రభువా నేను చేయవలసినవి అనేకములుగా ఉన్నవి. నేను ఎల్లప్పుడు, **నా సమయం, నా ధనం, నా స్థానం, నా దుస్తులు మొ॥** వాటి గురించి మాత్రమే ఆలోచించువాడుగా ఉంటున్నాను. నాకున్న అన్ని **హక్కులు** వదిలివేసి, యేసుక్రీస్తువలె సేవకుడుగా ఉండాలని నీవు నానుండి కోరుతున్నావు. నా కుటుంబసభ్యుల పట్ల నేను సంవత్సరాల కొలది చేసిన పాపములను క్షమించు. అయితే నేను మార్పు కోరుకుంటున్నాను. నేను ఇంకా ఎక్కువగా క్రీస్తువలె ఉండాలనుకుంటున్నాను. నీ మహిమ కొరకై నాలో దయచేసి ఇవి జరిగించు ప్రభువా !

సత్యవాక్యాలతో మన మనస్సులను నూతన పరచుకుంటే, ఆ దేవుని వాక్యం మొదట మన ఆలోచనలను, అటు తరువాత కార్యాలను రూపుదిద్దుతుంది. ఎంత ఎక్కువగా ధ్యానిస్తే అంత ఎక్కువగా మన విశ్వాసం అభివృద్ధి చెందుతుంది. పైన వాటి ప్రకారం నిజమైన ధ్యానంలో దేవుని ఆత్మతో లీనమైనట్లయితే, విశ్వాసము మొలకెత్తుతుంది. విశ్వాసం మనయొక్క ఊహలు, అనుమానాలు, గర్వం అనువాటిని తొలగించి నమ్మికను, కోరికను, ఆశను తెచ్చి ఆయన మార్గంలో ఉంచుతుంది. ఇక్కడినుండే విశ్వాస్యతం వస్తుంది. మనమెప్పుడైతే నూతన పందాలో జీవితాన్ని కోరుకుంటామో, లేదా చూస్తామో, అప్పుడు మనం నూతన మార్గంలో ప్రవర్తించుటకు సమర్పించుకున్నట్లు. ఇది మన బాహ్యపనులను మాత్రమే కాక అంతరంగిక స్వభావమును కూడా రూపుదిద్దుతుంది. విశ్వాస్యత ప్రేమలో దృడంగా జీవించుట ద్వారా వస్తుంది. దేవుని వాక్యం ద్వారా ఎంత ఎక్కువగా రూపుదిద్దబడితే, అంత తక్కువ శ్రమ పొందుకుంటాం.

# మనలో దేవుని విశ్వాస్యత

"యెహోవా కృపగలవాడు, ఆయన వాత్సల్యత యెడతెగక నిలుచునది, కనుక మనము నిర్మూలము కాకున్నవారము. అనుదినము నూతనముగా ఆయనకు వాత్సల్యత పుట్టుచున్నది" (విలాపవాక్యాలు 3:22,23)

ఎ. మానవుని యొక్క అవిశ్వాస్యత

బి. దేవుని యొక్క విశ్వాస్యత

సి. దేవుని విశ్వాస్యత మనలో ఉత్పన్నమగుట.

## ఎ. మానవుని యొక్క అవిశ్వాస్యత :

నీకు నీవుగా ఎమైనా నూతన సంవత్సర తీర్మాణాలు చేసుకున్నావో లేదో నాకు తెలీదు ఒకవేళ చేసినట్లయితే, ఆ తీర్మానాలు కొత్తవి వాటిని నీవు గతములో చేయలేదని ఇప్పడు చేస్తానని ఒప్పుకున్నట్లు. నీ సొంత ఆశలకు, తీర్మానాలకు తగినట్లుగా నీవు సామర్థ్యం చూపలేదు. ఒకవేళ మనం నూతన సంవత్సర తీర్మాణము చేసుకోలేక పోయినా, అక్కడి ప్రజల నుండి, మనం దృఢమైన వారం కాదని గుర్తించగలుగుతాము. మనం బలహీనమైనవారము ఎందుకంటే మనము దేనిని చేయాలో అది మనకు తెలిసినప్పటికినీ దానిని కొనసాగించలేము కనుక. మానవుడు తన యిష్టానికి వ్యతిరేకంగా ఏమి చేయడు అనునది అవివేకానుసారంగా కనబడుతుంది. కాని పదే పదే మనం చూస్తున్నాం, మానవుడు చేయాలని అనుకున్న దానిని, సరిగ్గా బాగా చేయలేకుంటున్నాడు, కాని తన ఆశలకు, కోరికలకు బానిసగా మారిపోతున్నాడు. ఎందుకు ఉదాహరణకు, మనుష్యుడు మందు త్రాగి తన బార్యను గత వారం కొట్టినట్లే కొట్టగలడా ? లేడు. మార్పు ఉంటుంది.




*దేవుడు మాత్రం అటువంటి తీర్మాణాలు తీసుకొనవలసిన అవసరంలేదు.* దేవుడు సంపూర్ణంగా నమ్మదగినవాడు. కాని మానవుడైతే పదే పదే తీర్మాణాలు పెట్టుకొని, నెరవేర్చాలని చూస్తాడు. దేవుడైతే సునాయసంగా ప్రయత్నాలు లేకుండగానే తన పరలోక చిత్తాన్ని జరిగించాడు.

దేవుని చిత్తమే ఆయన తీర్మాణము. ఆయనకు కావలసిందేమిటంటే, విశ్వాస్యత అన్నది ఏదైనా వ్యక్తిలో ఆయనకు కావలసిన దానిలో దృఢముగా ఉండడం. ఎప్పుడైతే ఒక వ్యక్తి నమ్మకస్తుడైతే, ఆ వ్యక్తి చెప్పే వాటిలో సంపూర్ణంగా, తన చిత్తాన్ని, ఉద్దేశాన్ని ప్రదర్శిస్తాడు. అతడు ఏమి చేస్తాడో, అది రసవత్తరంగా తన వ్యక్తిత్వాన్ని, అంతర్గత నిర్ణయాలను బయలు పరుస్తుంది. లోపల ఉన్నదే బయట రుజువుగా కనబడుతుంది.

దేవునికి - మానవునికి అనేకమైన వ్యత్యాసాలున్నాయి.

- దేవుడు సర్వశక్తి సంపన్నుడు, అయితే మానవుడు పనులు చేయాలంటే ఇతర శక్తిపై ఆధారపడాలి.
- దేవుడు నిజంగా స్వతంత్రుడు, మానవుడు స్వతంత్రుడుకాడు.
- దేవుడు సృజించబడలేదు, గాని మానవుడు సృజించబడ్డాడు.

కొన్ని స్వాభావిక వ్యత్యాసాలు దేవునికీ - మానవునికీ మధ్య ఉన్నాయి. కొన్ని వ్యత్యాసాలు అసలు ఉండనే ఉండవు. విశ్వాస్యత, పరిశుద్ధతలు అసలు దేవునికి, నరునికి మధ్య పోల్చవలసిన గుణం కాదు. కారణం ఏదంటే మానవుడు అపవాది తంత్రముల వలన పాపంలో పడిపోయాడు, కనుక తన ఉన్నత పిలుపును పోగొట్టుకున్నాడు. ఈ విధమైన తీర్మాణాలు మన ముందటి స్థితి యొక్క పతనాన్ని జ్ఞాపకం చేస్తుంది.

ఎవరన్నా, పేతురును అతని అపజయాలను ఆలోచించడానికి ఇష్టపడతారా ? పేతురు ఒక ప్రత్యేకమైన దానిని వాగ్దానం చేసాడు. కాని నిలబెట్టుకోలేక పోయాడు. పేతురు సహవాసం, యేసుప్రభువుకు అవసరమైన సమయాలలో సైతం, పేతురు నిలబడలేకపోయాడు. (మార్కు 14:29-31).

వారందరు యేసు దగ్గర అపజయం చూపారు. వారందరు తోడేళ్ళ మందను చూచి పారిపోవు గొర్రెలవలె చెదరి పోయారు.

***ఒక విశ్వాసనీయుడైన వ్యక్తి, వేరొకరి, నిజమైన ఉద్దేశ్యాలకు సరియైన వాడుగా ఉంటాడు :-*** ఇది మరలా మనమందరము దేవుని స్వరూపములో సృజించబడ్డామను విషయానికి తీసుకువెళ్తుంది - ఆయన యొక్క పరిశుద్ధతను మనలో పెట్టాడు. పడిపోవుటకు ముందు, మానవుడు కూడా దృఢమైన వ్యక్తిత్వము గలిగి జీవించెడివాడు. అప్పుడు అతడు ఎవరు, ఏమిచేసినాడు అనువాటికి వ్యత్యాసం ఉండేది కాదు. ఆయన కోరికలు, ఏది మంచిదో వాటితోనే జోడీయై యుండేవి. ఏవిధమైన అపజయాలు, పొరపాట్లు లేవు వాటికి వేదన, కన్నీరు అనేవి కూడా లేవు. ఏదైతే మానవుడు చెప్తాడో, చేస్తాడో అదంతా సంపూర్ణంగా అంతరంగ పురుషుని చిత్త ప్రకారము జరిగించెడివాడు.

ఈ దినం అనేక మార్గాల ద్వారా తన యొక్క అవిశ్వాస్యతను మనుష్యుడు కనబర్చుచున్నాడు. తన భార్యను సరిగా ప్రేమించక, ఆమెకు అవిశ్వాస పరుడుగా ఉంటున్నాడు. పిల్లలకు సరిగా క్రమశిక్షణ ఇవ్వలేని అవిశ్వాస పరుడుగా ఉంటున్నాడు, వారిని దైవభక్తిలో క్రమముగా పెంచలేకపోతున్నాడు. ఉద్యోగములో కూడా సమయాన్ని దొంగిలించి, తక్కువగా కష్టపడుతూ ఉండాల్సిన రీతిలో ఉండలేకపోతున్నాడు. తనపైన అధికారులైన వారికి సరియైన గౌరవము ఇవ్వకుండా అవిశ్వాస్యత కనపరుస్తున్నాడు.

- ప్రజలు విశ్వసనీయులు కారు, ఒక్కసారి అశ్లీల చిత్రాలు ఇంటర్ నెట్ దగ్గర ఎంతగా చూస్తున్నారో ఆలోచించండి.
- ప్రజలు విశ్వసనీయులు కారు, వివాహేతర సంబంధం వల్ల పుట్టిన పిల్లల గురించి ఆలోచించండి.
- ప్రజల విశ్వసనీయులు కారు, చెప్పిన అబద్ధములు, చేసిన అన్యాయాలు గురించి ఆలోచించండి.

ప్రజలు విశ్వసనీయులు కారు. నీకు ఒక ఉనికిని ఇచ్చి, నిన్ను పిలిచిన దేవునికి నీవు అవిశ్వాస్యత కనబరుస్తూ ఉన్న సంగతిని ఒప్పుకొనగలవా ? స్వస్తత అన్నది, నిజమైన విశ్వాస్యత అన్నది, ఎప్పుడైతే నీ అవిశ్వాస్యతను దేవుని పరిశుద్ధ కాంతిలో ఒప్పుకొని మరియు విశ్వాసనీయుడైన ప్రభువును నీ జీవితంను మార్చమని అడుగుట ద్వారా వస్తాది.

## బి. దేవుని యొక్క విశ్వాస్యత :-

దేవుడు విశ్వసనీయుడు, దేవుని మాటలు, వాగ్దానాలు, మనుష్యుని వాగ్దానాలు, మాటలుకు వ్యత్యాసం ఉంది. ఎందుకంటే దేవుడు నమ్మదగినవాడు. ఆయన మాట సంపూర్ణమైనది. ఆయన ఏదైనా ఒక మాట పలికితే, పూర్తిగా ఆయన ఏమైన ఉన్నాడో, ఏది సత్యమైనదో దానిని ఋజువు చేసేదిగా ఉంటాది.

ఈ కారణచేతనే మత్తయి 5 :33-37 లో యేసు ప్రజలను గద్దించాడు.

"మరియు నీవు అప్రమాణము చేయక నీ ప్రమాణములను ప్రభువుకు చెల్లింపవలెనని పూర్వీకులతో చెప్పబడిన మాట వినారుగదా, నేను మీతో చెప్పునది ఏమనగా- 'ఎంతమాత్రము ఒట్టుపెట్టుకొనవద్దు, నీ ప్రమాణములు ప్రభువుకు చెప్పి నెరవేర్చు' కాబట్టి మీ మాట అవునంటే అవును. కాదంటే కాదు. అని ఉండవలెను. వీటికి మించి ఉంటే అది దుష్టునినుండి పుట్టునది".

దేవుడు ప్రజలను ఒత్తిడి చేయడానికి ప్రయత్నించడు, దేవుడు అబద్ధికుడు కానేరడు. రోమా 3 :3-4 చెపుతున్నదేమనగా. " కొందరు అవిశ్వాసులైననేమి? వారు అవిశ్వాసులైనందున దేవుడు నమ్మదగినవాడు కాకపోవునా?

అట్లనరాదు. నీ మాటలలోనీవు నీతిమంతుడవుగా తీర్చబడునట్లును నీవు వాజ్యమాడునపుడు గెలుచునట్లునూ అని వ్రాయబడినట్లు ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును , దేవుడు సత్యంతుడుకాకతీరడు"

దేవుడు అబద్ధం పలకలేడు. ఏది సత్యమైనదో, నిజమైనదో దానినే వ్యక్తపరుచుతాడు. అందుకే 1తిమోతి 4:4 లో ఇలా వ్రాయుబడినది. " దేవుడు సృష్టించిన ప్రతీవస్తువు మంచిది. కృతజ్ఞతా స్తుతులు చెల్లించి పుచ్చుకొన్నయెడల, ఏదియు నిషేదింపతగినదికాదు ." దేవుడు ఎల్లపుడు, తనను వ్యక్తపరుచుకుంటాడు . ఎలాఅనగా తనసృష్టిద్వారాగాని,

లేదా తన వాక్కు ద్వారాగాని. అవి సంపూర్ణమైనవి దోషములేనివిగా నిరూపించుకుంటాడు. దోషముతో కూడినది చూపించగలిగినా లేదా, మాటనెరవేర్చుకోలేనట్లు నిరూపించగలిగితే , అది ఒక అసంభూతుడైనదేవునిగా చూపిస్తుది. అందుచేతనే హెబ్రూ పదం విశ్వాస్యత, సత్యం అనునవి ఒకేపదం తో చూపించబడ్డాయి.

ఈ కారణం చేత "భూమి ఆకాశం గతించినా నామాటలు ఎన్నడు గతింపవు" లేదా ఆయన మాటలు ఎన్నటికీ నశింపవు"అని చెప్పబడితిమి .మత్తయి 5 :17-19

**దేవునియొక్క విశ్వాస్యత ఆయనయొక్క రక్షణ ప్రణాళికలో స్పష్టమైనది .**

ఒక సంపూర్ణ, నిత్య రక్షణ ప్రణాళిక ను దేవుడు తన మహిమను వెల్లడి పరచుటకును, తన ప్రేమకరమైన ప్రణాళికలో దరిద్రపాపిని సైతం చేరుటకును రూపొందించాడు.

యేసు మరణమునకు తగిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయబడ్డాయని, తండ్రే దీనికి ప్రణాళిక వేసినాడని కూడా యేసుకు తెలుసు.

"దేవుడు నిశ్చయించిన సంకల్పము ఆయన భవిష్యత్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన ఈయనను మీరు దుష్టులచేత సిలువ వేయించి చంపిరి" (అపొ. కా॥ 2 : 23)

విశ్వాసమంటే దేవుని నిత్య ప్రణాళిక మరియు చిత్తమునందు సామాన్యముగా నమ్మిక ఉంచుట. విశ్వాసము దేనినీ సృష్టించదు కానీ గుర్తిస్తాది. దేవుడు మనుష్యులను రక్షించవలసిన అవసరం లేదు, అయితే ప్రజలను రక్షించాలని నిర్ణయం తీసుకున్నాడు కాబట్టి, ఆ ప్రణాళిక నెరవేర్చుట నిమిత్తం అన్ని విధాలా భరించవలసివచ్చింది. చివరకు తన కుమారుని మరణాన్ని కూడా.

**దేవుని విశ్వాస్యత ఆయనయొక్క తీర్పులో కూడా చూపబడ్డది :**

కొంతమంది ఈ రకమైన ప్రణాళికలో దోషమున్నట్లుగా, బాధాకరమైనదిగా, మరణం, తీర్పు ఉన్నట్లుగా భావిస్తారు. వారు దేవునియొక్క విశ్వాస్యతను ఎరుగలేకపోతున్నారు. దుష్టత్వాన్ని కనుక అంతమొందించకపోతే, దాని ఉద్రిక్తతవలన అది గొప్ప కలవరమైన అంధకారమునకు లోకాన్ని గురిచేస్తుంది. దుష్టత్వాన్ని, తిరుగుబాటును శిక్షించుట సరియైనది, అవసరమైనది. ఇదే తీర్పును మన స్వంత హృదయాలలో ధ్యానించుకోవాలి. ఎవరైనా నేరం చేస్తూ చలామణి అయిపోతూ ఉంటుంటే, మన హృదయాలు సహించలేవు, దిగ్భ్రాంతికి గురవుతాము. ఏదో చెడుకి విజయం న్యాయంపై ఉన్నట్లు. అప్పుడు ఏది ఏమైనా చెడుకి, చెడ్డవారికి సరియైన బుద్ధి చెప్పగలిగినప్పుడు, మనకు ఉపశమనం కలుగుతాది. దేవుని శిక్ష లోకముపై ఇంకా పూర్తిగా విధించబడలేదు. అది త్వరలో ఉన్నది. దుష్టులకు విధించిన తీర్పులన్నీ నెరవేరినప్పుడు, దేవుని యొక్క విశ్వాస్యత కనబడుతుంది. ప్రకటన గ్రంథములో కేవలం వాగ్దానం మాత్రమే కాకుండా, తిరుగుబాటు చేసినవారికి ఆయనయొక్క తీవ్రమైన ఉగ్రత (తీర్పు) కుమ్మరించబడుతుందని కూడా ఉంది.

ప్రకటన 22:11-22 ఇలాఉంది

"అన్యాయము చేయువాడు ఇంకా అన్యాయమే చేయనిమ్ము అపవిత్రుడైన వాడు ఇంకనూ అపవిత్రుడుగానే యుండనిమ్ము. నీతి మంతుడు ఇంకనూ నీతిమంతుడు గానే యుండనిమ్ము, పరిశుద్ధుడు ఇంకపూ పరిశుద్ధుడుగానే యుండనిమ్ము. ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియల చొప్పున ప్రతివానికి ఇచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద ఉన్నది".

***దేవుని యొక్క విశ్వాస్యత లోపము లేనిదై, పరిపూర్ణతగలదిగా ఉన్నది.***

దేవుని అవిశ్వాస్యత అన్నది స్థిరమైనది మరియు ఆయన ఎవరో తెలియపర్చే నిజమైన వైఖరియైయున్నది. పరిపూర్ణమైనది మరియు దోసరహితమైనది. దేవుడు చేసిన సమస్తం మంచిదే, సరియైనది మరియు పరిపూర్ణమైనది. దీనిని మనం ఏదేను తోటలో చూస్తున్నాము. హవ్వ యొక్క సృష్టిలో చూస్తున్నాము. దీని గురించి పౌలు ఆయన చిత్తం ఎలాంటిదో ***రోమా 12:2 లో చెపుతున్నాడు.***

"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందుడి".

దేవుడు విశ్వాసనీయుడు, ఎన్నడూ అవిశ్వాస్యతను చూపడు. అందుకే కీర్తనాకారుడు, కీర్తన 89:1లో ఈ విధంగా అంటున్నాడు. "తరతరములకు నీ విశ్వాస్యతను, నా నోటతో తెలియ పరిచెదను" మరియు 2వ వచనములో "ఆకాశమందు నీ విశ్వాస్యతను స్థిరపరచుకొందువు" అంటున్నాడు. దేవుడు తన వ్యక్తిత్వమును, చిత్తాన్ని బైబిల్‌లోను, మరియు తన కుమారుని యందు వ్యక్తపరిచాడు. ఆయన చిత్తాన్ని, వ్యక్తిత్వాన్ని తృణీకరించిన వాడు నేర స్థాపన చేసిన వాడుగా ఉంటూ తిరస్కరించినంతకాలము శిక్షకు గురికాగలడు.

తీర్పు కేవలం పరిస్థితులు సరిచేయుటకే. ఒకవేళ ప్రకృతి సంబంధమైన విపత్తులు, చాలా ఘోరమైనవి అని తలిచేకంటే, అవి పరిస్థితులు విషమించకుండా ఉండులాగున దేవుడు ముందుగా ఇచ్చే క్రమశిక్షణ చర్యలుగా, హెచ్చరికలుగా గుర్తించాలి. దేవుడు ఇప్పుడు నూతన భూమి, నూతన ఆకాశములను అనగా పాపం మరియు ఆక్రమము లేని వాటిని చేస్తున్నాడు. అది విశ్వాస్యత ఉంచబడిన ప్రదేశం కనుక అక్కడ కన్నీరును, ఏడ్పునూ ఉండవు. జంతువులు జడియవు. వాతావరణంలో మార్పులుండవు, ఏవిధమైన నెపములు దేని నిమిత్తం లేకుండా దేవుని ఉద్దేశ్యాలను చిత్తాలను నెరవేర్చుతాము.

### సి. దేవుని విశ్వాస్యత మనలో ఉన్నది :

దేవుని విశ్వాస్యత మన జీవితాలలో పొందుకోవాలని, ఎప్పుడో రాబోతున్న లోకము కొరకు వేచి యుండనవసరం లేదు. దేవుని రాజ్యం మనమధ్యలోనే ఉన్నది, దేవుడు విశ్వాస్యత చూపేవాడు గనుక, మనలో ప్రతి ఒక్కరిలో పని చేస్తున్నట్లే. ఆయన స్వరూపంలోకి మార్చినట్లే ఇవన్నీ జరగాలంటే సత్యవర్తనులుగా విశ్వాసపాత్రులుగా ఉండాలి. మన పనిలోనైన, ఉద్యోగంలోనైన, స్కూల్ లోనైనా, గృహములోనైనా మనం దేనిని చేయడానికి తీర్మానించ బడ్డామో అదే చేయాలి. సత్యాన్ని పలుకుతూ, దుష్ట పలుకులను దూర పర్చాలి. కొలస్సీ 3:8-10 లో ఉన్నట్లు పాటించాలి.

విశ్వాస భరిత స్త్రీ, పురుషులుగా చేయబడి, క్రైస్తవుడిగా ఎదగాలంటే కొన్ని ప్రాముఖ్యమైన సత్యాలు నేర్చుకోవాలి.

1. మన అపజయాలు ఒప్పుకొని, పాపాల నుండి కడగమని దేవున్ని అడగాలి.
2. చెడును విసర్జించి, మనలను ఏ విషయాల్లో ఏది ఎక్కువగా ప్రభావితం చేస్తుందో దాన్ని కట్టిపెట్టాలి.
3. దేనికైతే లొంగిపోయి తప్పు చేస్తున్నామో వాటిని తిరిగి సమకూర్చమని ప్రభువుని అడగాలి. (ఉదా : బాధ్యతల విషయంలో, సువార్త పరిచర్య విషయంలో, నమ్మకత్వంలో, ప్రేమించుటలో మొ॥ వాటిలో సరిగా ఉండునట్లుగా యధాస్థానంలో ఉంచమని అడగాలి).
4. ఆయనను అనుసరించే, మన చిత్తాలను జరిగించాలి. క్రైస్తవులకు విశ్వాస్యత అనగా దేవుని చిత్తం మన జీవితాలలో జరిగించడమే, ఆయన ఏది కోరుకుంటాడో అది మన అనుదిన కర్తవ్యం అవుతుంది.

ఈ కారణం చేత మనం అనుదినం ఆయన వాక్కులను ధ్యానించాలి. ఆయన వాక్యమే సత్యం. ఇది లేకుండా ఉంటే మన గురిని కోల్పోతాం. ఆయన వాక్యం ద్వారా ఆయన లోనికి మనలను తిరిగి సమకూర్చుకొని, ఆయనకిష్టమొచ్చిన రీతిలో తిరిగి చేస్తాడు. మాటల చేత కాదు గాని, క్రియల చేత ఆయన చిత్తానికి మనలను మనం అప్పగించుకోవాలి. నీ చిత్తం జరిగించుకోవడానికి నీ ఉద్రేకాల్ని, శక్తిని, ఉపయోగించకు.

మనం ఆయనలో, ఆయన చిత్తంలో ఎదుగుతున్నందున, ఆయన యొక్క విశ్వాసనీయ సేవకులుగా ఉండుటకు దోహదమవుతుంది. కీర్తన 31:23,24

ఒక వేళ కాలము కష్టమైనదిగా ఉన్ననూ, రాత్రి దూరముగా ఉన్నను, ఆహారము కొదువైనను, ప్రోత్సాహము కొరతైనను, దేవుడు నీ దగ్గరే ఉన్నాడు. ఆయనకు మహిమార్థముగా అన్ని కార్యాలు చేస్తాడు.

భూమి యందు ఉన్నంతకాలము, ఆయన యందు నమ్మిక యుంచుటకు ఏది అవసరమో దాని నిమిత్తం, ఆయన వాగ్దానాల నిమిత్తం ఎదురు చూచుటకు అవకాశంగా ఉంది. దేవుడు మనకు, ఆయనను ప్రేమించే హృదయం, ఆయన చిత్తం జరిగించే అవకాశం ఇచ్చాడు. మనలో ఆయన విశ్వాస్యతను పెంపొందించాలని ఆయన కోరుకొనుచున్నాడు. అందు మూలముగా మన నవీన స్వభావమునకు, పిలుపునకు తగినట్లుగా మనలో ఉండే పరిశుద్ధాత్మ ద్వారా జీవించగలము.

### అన్వయము :

విశ్వాసపరుడుగా, కదలని వాడుగా దృఢమైన వాడుగా, సిద్ధమనస్కులైన దేవుని కుమారుడుగా, కుమార్తెగా ఉండు. పాపాన్ని విడిచి క్రీస్తు వద్దకు పరిగెత్తు. అప్పుడు మాత్రమే లోకము దేహము యొక్క ఆకర్షణల నుండి దూరముగా ఉండగలము. అప్పుడు మాత్రమే మన ఆరాధన కార్యక్రమములు జీవమైనవిగాను, ఆత్మ పరిపాలనము చేయునవిగాను ఉంటాయి. నీ జీవితము ద్వారా నిత్య పరిశుద్ధుడైన వాడు ఆయన చిత్తాన్ని బయల పర్చబోతున్నాడు కాబట్టి నా ప్రియ సహోదరీ, సహోదరుడా మేలుకో. ఆయన యొక్క మహద్దైక, పరిశుద్ధ కార్యాలకు అవును, అవును జరగాలి అని చెప్పు. ఆయన యొక్క హృదయాన్ని, ఉద్ధేశ్యాలను, మన ఉద్దేశ్యాలలో, జీవితాలలో ప్రతిబింబించనిచ్చి, ధ్యానించు.

నా శక్తి, ఆలోచనలు, మాటలు, పనులు, దినాలు, గడియలు అన్నీ క్రీస్తుకే, అన్ని క్రీస్తుకే.


మిమ్మును పిలచిన దేవుడు నమ్మదగిన వాడు. 1 కొరింథీ 1:9

దేవుడు నమ్మదగిన వాడు ... శోధన నుండి తప్పించు మార్గమును చూపును. 1 కొరింథీ 10:13.

దేవుడు నమ్మదగిన వాడు, ఆయన వాక్యం సత్యం 2 కొరింథీ 1:18.

# దేవుని విశ్వాస్యత మరియు సాతాను ప్రణాళిక

దేవుని విశ్వాస్యత నిత్యత్వానికి ముందే ఆయనలో నిర్ణయింపబడినది. దేవుని విశ్వాస్యత పరిస్థితుల ప్రభావం వలననో, లేక మన బలహీన విశ్వాసం వలననో వచ్చినది కాదు. ఇది సైతాను మనలో పెట్టే ఒక పాత అబద్దపు ఆలోచన, దాని ద్వారా దేవుని యందు నమ్మిక ఉంచుటనుండి తప్పిస్తాడు. ఏఏ విధంగా వాదనలు ఉన్నాయి ?




1. మొదటిగా మనం, మన యొక్క అవిశ్వాస్యత విషయంలో నిందించబడతాము. అనేక రంగాలలో ఇది నిజము. దుష్టుడే నిందమోపువాడు. అయితే మనం మన పాపాలను బట్టి దేవున్ని క్షమాపణ వేడుకోవాలి, వేడుకోగలము. కాని దుష్టునికి అది ఇష్టం ఉండదు. అతడికి దీనత్వం , ఒప్పు కొనుట వద్దు. అతడికెప్పుడూ మనలో చెడ్డ ఆలోచనలు ఉండడం, దాని ద్వారా నిరాశలోని వెళ్లిపోవడం కావాలి. అందుకూ ఈ ఒక్క ఆలోచననే రానివ్వకుండా చేస్తాడు.

2. సాతాను, మరియు తన ప్రతినిధులు వచ్చి, మనమిక దేవుని సహాయం పొందుకోలేము, అయోగ్యులము అని, క్షమాపణ కూడా దొరకదు అని ఒప్పింపచేస్తాయి. అది నిజమే కూడా. ఆయన యొక్క సహాయంకు పాత్రులము కాదు. కేవలం కృపయే కారణం. దేవుని కృప గురించి ఆలోచించనీయకుండా, మన నిస్సహాయతను, అయోగ్యతను చూపిస్తాడు. అక్కడితో సాతాను ఆగిపోడు. ఆ ఆలోచనను అసహ్యించుకొంటాడు. ఇంకా త్వరగా ముందుకి వెళ్లతాడు. వాక్యవెలుగులో సత్యాలను, కృపలను ధ్యానించనీయకుండా అనేక దుష్ట ఆలోచనలు పెట్టుట ద్వారా కృంగదీస్తాడు.

3. అప్పుడు మనలను అవమాన పరుస్తూ "ఆయన సహాయం పొందుకొనుటకు నీవు యోగ్యుడవు కాదు, కాబట్టి నీవు ఆయనను విడిచి పెట్టేయి" అంటాడు. దీనికీ తోడుగా అసత్యకరమైన ఆలోచనలు పెడతాడు. అవి "దేవుడు నిన్ను విడిచి పెట్టేసాడు" "నీవు మంచివాడవు కాదు'. "నీ పాపం, నీవు ఆయన వాడవు కాదని నిరూపిస్తుంది". అను తలంపులు పుట్టిస్తాడు.

ఈ సైతాను తంత్రాల ద్వారా ఒక విధంగా మన విశ్వాసాన్ని పరీక్ష చేసుకొని తద్వారా విడిచి పెట్టేయడానికి మార్గం చూపుతుంది. ఇటువంటి రోడ్డుగుండా ఎప్పుడైనా వెళ్లవా ?

**ఎర వేయుట :**

అయితే ఏమిటి పరిష్కారము ? పరిష్కార మార్గమేదనగా దేవుని యొక్క సత్యమును నడుము కట్టుగా ఉంచుకోవాలి. ప్రతి తలంపును వ్రాసుకొని వాటిని ఒప్పుకోవాలి. జ్ఞాపకం ఉంచుకొండి, సాతాను మీకు కావలసిన సత్యాన్ని ఇచ్చి, దేవుడే మాట్లాడుతున్నట్లుగా తలంచునట్లు చేస్తుంది. కాని వాడు మార్పులేని వాడు కనుక, తప్పుడు ఆలోచనలు పుట్టించడం ప్రారంభిస్తాడు. ఎప్పుడైతే మనం నిజమైన తలంపును అనగా "మేము మరలా తప్పిదం చేసాము" లేదా "దేవుని సహాయం పొందుకొనే యోగ్యత లేదు" అని గుర్తించినపుడు, మనం వాటితో అంగీకరించాలి, ఎందుకంటే అవి ముమ్మాటికి నిజాలు. మనం దేవుని యెదుట పడిపోయిన వారము. మనకు తెలియపర్చిన ఆయనయొక్క మంచితనమునకు పొందనర్హులము కాకపోతిమి. ఇందుకోసమే కృప మరియు రక్షణ ఇచ్చినాడు. ఏదైనా, తరువాత పాఠ్యభాగము కొద్దిగా యుక్తి కలది అనేక సార్లు అందుకే వలలో చిక్కుకుంటాము.

**గేలము వేయుట :**

సాతానుడు మన మనసులలోకి తప్పుడు తలంపులను పుట్టిస్తాడు. వాటి గురించి ఈవిధంగా అనుకోవాలి. దేవుని

యొక్క విశ్వాస్యతను తలంచుకోవడం దుష్టుడైన సాతానుకి ఇష్టముండదు. కనుక ఇక ఆలోచించకుండా చేసి, అక్కడితో ఉన్న తలంపుతోనే ఆగిపోవునట్లు చేస్తాడు. రెండు ఉదాహరణ చెప్పుచున్నాను.

) నీవు మరలా అపజయం పాలయ్యావు కనుక ఇక వదిలేయవచ్చు.
) దేవుని సహాయం పొందే అర్హత కోల్పోయావు, కనుక సహాయం ఇంకోచోట నుండి పొందుకోవచ్చు.

ఈ విధమైన తలంపులు అనేకమైనవి గూడుకట్టుకొనేటట్లు చేసి, అపజయంనకు సంబంధించిన ఆలోచనలు, మనపై మనమే కనికరపడుతూ, చివరికి అయోమయ స్థితికి వెళ్లేటట్లుగా చేసేస్తాడు, మన ఆలోచనలను అదుపు చేయకపోతే, మనం నిరాశ, నిశ్పృహలోకి నెట్టివేయబడతాం. ఆత్మహత్యకు సిద్ధపడతాం. అది అన్ని ఆశలను, తప్పించుకొనే మార్గాలను వదిలేసేటట్లు చేసే చిహ్నం. చీకటితో నిండిన ఆశలను, పరిస్థితులను ఎదుర్కొనలేక ఆత్మహత్యే శరణ్య మనుకుంటాం.

## కృంగదీసే తలంపులు ఏవి ?

) నీవు మంచికి పనికి రావు.
) ఇక మీదట మంచివాడిగా ఉండలేవు.
) దేవుడు నిన్ను విడిచిపెట్టేసాడు.
) వదిలివేసుకొంటే మంచిది.
) నీకు దేవుడు ఏవిధమైన సహాయం చేయలేదు.
) దేవుడు విశ్వాస్యత లేని వాడు, నమ్మదగిన వాడు కాడు.
) మరలా కలవరంలో పడ్డావు.
) ఈ విధంగా దేవుడు నిన్ను చూస్తున్నాడు కాబట్టి ఆయన్ను కాకుండా వేరే వారిని నమ్ముకుంటే మంచిది..

ఒక వేళ మీరు విశ్వాసం అనే అంశము గురించి ప్రస్తావిస్తున్న సమయంలో సైతాను యొక్క తంత్రాలు ఎందుకు ప్రస్తావించుకోవాలి అనుకోవచ్చు. ఎందుకంటే, దేవుని విశ్వాస్యత విషయంలో మన బలహీనతలను, అపజయాలను తప్పుడు అర్థములు, తలంపులు పుట్టిస్తున్న దుష్టుడు గురించి తెలుసుకొని, అడ్డుకొను నిమిత్తం. దేవుని యొక్క విశ్వాస్యత శక్తివంతమైన సత్యం గలది కనుక ఏ సమయంలోనైనా అయోమయస్థితిలో ఉన్న మన హృదయాలకు అన్వయించుకోవచ్చు. మన పాపంలో కూడా దేవుడు విశ్వాస్యత చూపాడు.

"ఈ మాట నమ్మదగినది, ఏదనగా - మన మాయనతో కూడా చనిపోయిన వారమైతే ఆయనతో కూడా బ్రతుకుదుము. సహించిన వారమైతే ఆయనతో కూడా ఏలుదుము. ఆయనను ఎరుగమంటే, ఆయనకూడ యెరుగననును. మనము నమ్మదగని వారమైననూ, ఆయన నమ్మదగిన వాడుగా ఉండును. ఆయన తన స్వభావమునకు విరోధముగా ఏదియు చేయలేడు" 2 తిమోతి 2:11-13.

ఇక్కడ మన అంశం, కొన్నిసార్లు విశ్వాసం లేని వారుగా ఉంటామని కాదు. దీనిని ఒప్పుకోవాలి. సువార్త అన్నది రెండు సత్యాలపైన నిర్మించబడ్డది. 1. మన బలహీనత. 2. మన పాపాలు

) మనం పాపులం కనుక పాపం చేస్తాం.
) మనం కృప వల్లనే రక్షించబడ్డాము. కాని మన స్వనీతి వల్ల కాదు.

మన యొక్క అంతులేని అపజయాలలో దేవుడు తన యొక్క విశ్వాస్యతను కనుపర్చాడు. పౌలు రోమా 3:3,4 లో చెప్పినట్లు. "కొందరు అవిశ్వాసులైనా నేమి ? వారు అవిశ్వాసులైనందున దేవుడు నమ్మదగిన వాడు కాకపోవునా ? అట్లనరాదు. నీ మాటలలో నీవు నీతి మంతుడవుగా తీర్చబడునట్లును, నీవు వ్యాజ్యెమాడునపుడు గెలుచునట్లును అని వ్రాయబడిన ప్రకారం ప్రతి మనష్యుడును అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు".

తన ప్రేమను, కృపను పాపులమైన మన యెడ కుమ్మరిస్తున్న, మన దేవుని విశ్వాస్యతపై ఎన్నడూ అనుమాన పడకూడదు. దేవుడు తన స్వభావము మార్చుకోలేడు. ఆయన వాగ్ధానములు సత్యములు. మనతో ఆయన కున్న సంబంధములు ఎప్పుడూ విశ్వాసనీయమైనవి మరియు స్థిరమైనవి. ఈ సత్యాన్ని మన జీవితంలో, మనస్సులలో నింపుకున్నట్లయితే, మన పోరాటంలో సగం గెలిచినట్లే. అలా చేసిన నాటి నుండి, మనం దేవుని విశ్వాస్యతను ప్రశ్నించము. విశ్వాసభ్రష్టత్వానికి లోనవ్వము.